Estd. 1930. "Zamin Ryot", Nellore. R. No. M. 3152.
8 పేజీలు అణా: A National Kisan Weekly.

# జమీన్ రైతు

సంపుటం 13 సంచిక 30 | శుక్రవారము : నెల్లూరు : 24-7-42 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.




## రష్యా:-

ఐరోపా యుద్ధం ప్రారంభమై ఇప్పటికి 34 మాసాలు; రష్యాయుద్ధంమాత్రం ఉపక్రమించబడి 12 మాసాలు—

కాని రష్యాలో నేడున్న క్లిష్టపరిస్థితులు ఇంతకుముందెప్పుడు కలగలేదు. ప్రపంచ యుద్ధమంతా రష్యామీద ఆధారపడియున్నది. రష్యా పడిపోయిందంటే ఇక తక్కిన దేశాలు తలవంచక తప్పదు.

రష్యాలో హిట్లరు వేసవి యుద్ధమునేడి ప్రారంభించి నెలరోజులు దాటింది. అప్పుడే చాలా భాగం ముందుకు పోయ్యాడు. గత సంవత్సర యుద్ధమంతా మాస్కోమీదకు కేంద్రీకరించబడింది. నేడు ఆ ప్లానుమార్చి కాకసస్ ప్రాంతంమీదకు దాడి సాగిస్తున్నాడు. ఒకదాడి వోరోనెజ్‌కు దక్షిణాన డాన్‌నదినిదాటి స్టాలిన్‌గ్రాడ్ వైపుకు పోతున్నది. అది స్టాలిన్‌గ్రాడ్‌కు యాభై మైళ్ల దూరాన ఉన్నది. మరోదాడి వోరోనెజ్‌కు దక్షిణంగా మాస్కో-రాస్టావ్ రైల్వేలైను మీదుగా రోస్టావ్ వైపుకు నెట్టుకొనిపోయింది. మరొకదాడి టాగన్‌రోగ్ నుండి తూర్పుగా రాస్టావ్ మీదకు వస్తున్నది. ఇంకొకదాడి ఈశాన్యాన్నుండి రాస్టావ్ మీదకు వస్తున్నది. మొత్తానికి మూడుదిక్కులనుండి రాస్టావుముట్టడి సాగుతున్నది.

కావున జర్మన్ ప్లానేమిగా వుంటుందంటే? ఖార్కోవ్, మాస్కో రైల్వేలైను మీదుండే కురుస్కునుండి తూర్పు డాన్‌నది వొడ్డునవుండే వోరోనెజ్ పట్నంమీదుగా స్టాలిన్‌గ్రాడ్ వరకు ఆక్రమించుకొంటే రష్యాను రెండుభాగాలు చేసి ఉత్తర దక్షిణ సైన్యాలను విడగొట్టి రష్యామీద దెబ్బతీయాలని వుంటుంది. ఈ ప్లాను సాగిందంటే రష్యాకుమహాప్రమాదం..దీనివల్ల డాన్ నది వాల్గానదులయొక్క సారవంతమైన పల్లపు నేల భూములు పంటతోసహా జర్మన్ స్వాధీనంగావడం, యూరపులోకంతా పెద్దనది అయిన వాల్గానది వొడ్డుననున్న ముఖ్య రష్యా సమిష్టి పొలాలవంతెనలు ట్రాక్టర్ల నిర్మాణానికి కేంద్రమైన స్టాలిన్‌గ్రాడ్ స్వాధీనంగావడం, రష్యా సైన్యం రెండుభాగాలై బలహీనమైపోవడం, సంవత్సరానికి 250 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తిచేసే కాకసస్ నూనెగనులు జర్మన్ చేతికి పోవడం జరుగుతుంది.

కాని కాలం ఏమి తీసుకుంటుందో? వోరోనెజ్ పట్నం ఇంకా జర్మన్ స్వాధీనంకాలేదు. ఈవారంలో రష్యాఎదురుదాడులు తీవ్రంగా వున్నాయి. ఇక్కడ చిన్న నేడు జర్మన్ సైన్యం చాలా క్లిష్టపరిస్థితుల్లో చిక్కున్నది. వంతెనలు ధ్వంసంచేసి తిరుగా పడమరకు నెట్టారు. జర్మన్ నష్టాలు అపారం. గత 3 వారాల్లో 3 వేల టాంకులను జర్మన్ గోల్పోయింది. యిక్కడ రష్యా సైన్యాన్నంతా కేంద్రీకరించి ఎదుర్కొంటున్నారు. ఒకవేళ జర్మన్‌దాడి స్టాలిన్ గ్రాడ్ వైపు సాగినా అక్కడ మహాఘోరయుద్ధం సాగి జర్మన్ బలాన్నంతా ధ్వంసంచేయగలదు.

## రెండోరంగం:-

ఈ క్లిష్ట పరిస్థితులలో జర్మన్‌వాడికి యూరపులో రెండోరంగం కల్పించమని మహోద్యమం చేస్తున్నారు. వెంటనే రెండోరంగం కల్పించకుంటే రష్యాలో మహాదుర్భర పరిస్థితులు ఏర్పడవచ్చు. కాని మనవారు రెండోరంగం వెంటనే కల్పించడం సాధ్యమా అనే ప్రశ్నకూడ ఉండనే ఉన్నది. మిత్రమండలి రెండోరంగం కల్పించకపోతే రష్యాను మరీ బలహీనపరచడానికి తూర్పున సైబీరియా ప్రాంతంలో జపాన్ రెండోరంగాన్ని కల్పిస్తే అప్పుడు మరీ రష్యాకు ప్రమాదం ఏర్పడుతుంది. యూరపులో రెండోరంగం ఏర్పరచినాగూడా జపాన్ బాధ తప్పక వుండొచ్చు. కావున రష్యా స్థితిగతులు యోచిస్తే వెంటనే రెండోరంగం అవసరమనిమాత్రం తేలుతుంది. మిత్రమండలి స్థితిగతులు ఆలోచిస్తే అది చిక్కుప్రశ్నగా వుంది. కావున ఈ సమస్య ఎట్లా పరిష్కరిస్తారో?

## ఈజిప్టు:-

ఎల్ ఆమీన్ వద్ద భూమిమీద యుద్ధమేమో మామూలుగానే స్థంభించియుంది. కాని బ్రిటీషు విమానాలు, నావికాదళం, ఎల్ ఆమీన్‌కు పడమర రేవుపట్నమైన మెర్సామట్రూమీద తీవ్రంగా విజృంభించి దాడి సాగిస్తున్నవి. శత్రువు ముందు మెర్సామట్రూకు సప్లయిలు చేరవేసుకొని తద్వారా ఎల్ ఆమీన్‌కు తెస్తున్నాడు. అందువల్ల ఆసప్లయిల విధ్వంసం చేయడానికే ఈకృషి. 19 తేదివారు బ్రిటీష్ నౌకాదళం, విమానదళం, పూర్తి దాడి సాగించి శత్రు సామగ్రిని నష్టపరచారు. రేవును శిథిలపరిచారు. ఫూకావద్ద శత్రువు తాలూకా 4 విమానాశ్రయాల మీదగూడా విమానదాడి సాగింది. ఈలావుంది. ఈజిప్టు యుద్ధ పరిస్థితులు

*

కాకసస్ ముఖద్వారమగు రాస్టావ్ వైపుకు జర్మనులవత్తిడి జాస్తిఅయింది. నిజమైన కాకసస్ నూనెగనులమీదకు యుద్ధం ప్రారంభమైందంటున్నారు. రాస్టావుకు ఉత్తరం 30 మైళ్ళవరకు యుద్ధం నెట్టుకొనివచ్చింది.

ఈజిప్టులో విజృంభణ తిరుగా హెచ్చింది. టెలెల్ఐసాకొండ బ్రిటీషుస్వాధీనమైంది.

---

## స్టుడియో వార్తలు

రేణుకావారి "భాగ్యలక్ష్మి" పూర్తి అయినట్లే.

"దీనబంధు" మద్రాసులో 25 తేది రిలీజ్ అంటున్నారు 'ప్రభాత్'లో.

మీర్జాపూర్‌వారి "సంసారనారద" - గణపతివారి "నారదసంసారం" ఏ దశలో వున్నవో?

ఈజమీందారిద్దరు నారదుని సంసారంమీద బడ్డారు. ఎవరిసంసారం ముందుకొస్తదో?

"సుమతి" అక్టోబర్‌లో రిలీజ్ అంటున్నారు.

"పోతన" పూర్తిఅయింది. కాపీలు ప్రింటు అవుతున్నవి. ముహూర్త మెప్పుడో?

"కృష్ణ ఫిల్మ్ స్టార్ కంబైన్సు వారిది. పూర్తి అయింది. విడుదల సన్నాహాలే యిక.

కాంచనమాల వాహినీవారితో తగవు, వై. వి. రావుతో వైరం, రామబ్రంహ్మంతో మూతివిరుపు, జెమినీవారితో కలహం,
ఏమిటీ ఆంధ్ర సినీమా రాణి దౌర్భాగ్యం?
"కాలము పోవుచున్నది,
వికాసముతగ్గదు నెమ్మొగంబులో
తేలదు నేటికైన ఒక తెన్ను"
అన్నాడు ఒక కవికుమారుడు ఈమెనుగూర్చి-

పూర్వప్రపంచంలో సారథి రామబ్రంహ్మంగారి శేఖని "సౌదామిని" సృష్టిలో నిమగ్నమై వున్నట్లు—

హెచ్. యం. రెడ్డిగారు 'అమృతహస్తా'న్ని పూర్తిచేస్తున్నారా?

మైకా భాగ్యవిధాత దువ్వూరు నారాయణరెడ్డిగారి స్టుడియో నిర్మాణం ఎంతలోవుంది?

కారీగ్రాంటుఅనే ఫిల్మునటుడు బర్బరాఆనే కోటీశ్వరురాలిని పెండ్లాడాడట.

## ముఖ్య వార్తలు

వర్కింగ్‌కమిటీ 4 తేదిన, అఖిలభారత కాంగ్రెసుసంఘం ఆగష్టు 7 తేదిన బొంబాయిలో సమావేశమౌతున్నవి. గాంధీగారుప్రకటించబోవు కొత్త వుద్యమ తత్వాన్ని గూర్చి చర్చ జరుగుతుంది. దీనిలో ఆమోదించబడిన తర్వాత త్వరలోనే ఉద్యమం ప్రారంభంకావచ్చు.

గాంధిగారుగూడ 7 తేది సభకు బొంబాయి వెళ్లతారట.

★

మద్రాసులో పెద్దదైన బహోటా హోటలు పరాబు అగ్గిపెట్టెను జాస్తిధరకు అమ్మినవాడని రు 100 లు జుల్మానా విధించబడెను.

★

గాంధిగార్ని అరెస్టుచేస్తారా? హరిజన పత్రికపై చర్యబుద్ధ్యకుంటారా? అనే ప్రశ్నలున్నవి దేశంలో-

7 తేది బొంబాయిలో జరిగేవు అఖిల భారత కాంగ్రెసు తీర్మానం తప్పనిసరిగాని యే చర్య బుద్ధ్యకోరు అని డిల్లీ వార్తలు.

అప్పుడుగూడా బైటకురానీకుండా, బైట ప్రపంచంతో సంబంధం లేకుండా సేవాగ్రామంలోనే వుంచుతారుగాని అరెస్టుచెయ్యరు అంటుంది ఆకాశవాణి.

7 తేది బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశమే జరక్కుండా చేస్తారేమో అనే వదంతులుగూడా వున్నవి. కాని వాటికంత ప్రాముఖ్య మివ్వడంలేదు.

★

కర్నూలుజిల్లాలో 8 తేది ధాన్యపు పొలరను లూటీచేశారు.

★

నంద్యాలతాలూకా పెసరాయి గ్రామంలో పార్టీల సందర్భంకలో రంగారెడ్డిఅనే అతనిమీద బాంబు ప్రయోగించారని, అతనికితప్పి అతని భార్యకు ముక్కలు తగిలి కొద్దిగాయాలైనవని వార్త.

★

ఆంధ్రకాంగ్రెసువారు, రంగాగారు అఖిల భారత ఆహారపదార్థాల కంట్రోలు సంఘములో సభ్యులుగా వుండుటను గూర్చి పార్లమెంటరీ కమిటీవారి అభిప్రాయాన్ని కోరిరి.

బొబ్బిలి ★ 26-7-42 ఆదివారం రాత్రి 9-30 కు

నెల్లూరు టౌన్‌హాల్లో

వై. వి. రావు - స్థానం - భానుమతి - బి. ఆర్. పంతులు (సాహార భక్తతుకారాం హీరో) నాగరాజరావు - ఇంకా ఎందరో గొప్పవారే నటింతురు.

టిక్కెట్లు: డోనర్సు రు 10, రిజర్వుడు రు 5, మొదటితరగతి రు 3-8-0, కుర్చీ 2-4-0, బెంచి 1-2-0, బాల్కనీ 0-8-0.

# రైతులు

## భీమవరంతాలూకాలో పేదరైతులమీద 144 సెక్షన్

విశాఖజిల్లా భీమవరం తాలూకాలో కల్ప పూడి, కాళ్ల, కొడ్డపూడి బొండాడ వగైరా గ్రామాదుల్లో సాగుకు వీలుగావున్న బంజరుభూమి షుమారు 5 వేల యకరాలు వున్నది. ఆగ్రామాదుల్లో వ్యవసాయమే జీవనోపాధిగల పేదరైతు లు షుమారు 6 వేలువున్నారు.

యుద్ధకాలమందు రాష్ట్రములో ఆహారపదార్థములను ఎక్కువగా ఉత్పత్తి చేయవలసిన అవుసరమును గుర్తించి రాష్ట్రములో సాగుకు వీలుగావున్న బంజరు భూములను వ్యవసాయమునకుగాను పేదరైతులకు యివ్వవలసిందిగా స్థానికాధికారులకు ఆర్డర్లు పంపినారు. ఆ ఆర్డరుసంగతి పేదరైతులు వినగానే అతి ఉత్సాహంతో ఆహారపదార్థములను ఎక్కువగా ఉత్పత్తి చేయుటకు పూనుకొనిరి. కాని పెద్దభూస్వాములు వ్యవసాయేతర వృత్తిగలిగిన ప్లీడర్లు మొదలగువారు అధికారులలో తమ పలుకుబడిని వినియోగించుకొని సాగుకు వీలుగావున్న భూములన్నిటిని ఆక్రమించుకున్నారు. ఇది చాలఅన్యాయము.

రోజు రోజుకు ఆసన్నమగుచున్న ఫాసిస్టు దురాక్రమణవల్ల కలిగే ఆపాంతరాలను ఎదుర్కొనుటకును, ఆహార అధికోత్పత్తిద్వారా పేదప్రజల లోవచ్చే కరువును ఆపుటకు బంజరుభూములు పేదరైతులకు పంపిణీచేయుటే ఉత్తమమని మా నమ్మకం. కాని ఇచ్చటి స్థానికాధికారులు ధనవంతులయొక్క పలుకుబడికిలోనై దానికి విరుద్ధంగా ప్రవర్తించుచున్నారు.

బొండాడ గ్రామంలోని బంజరుభూమి షుమారు 24 యకరములు గత సంవత్సరం 20 మంది పేదరైతులు ప్రభుత్వ అనుమతితో సాగుచేసి ప్రభుత్వమునకు పన్నులు కట్టారు. ఆ భూమిని ఈ సం॥రం వ్యవసాయేతర వృత్తిగల్గిన భీమవరం వానునకు స్థానికాధికారులు ఆర్డర్లు చేసినారు. దానిపై గత సం॥రం సాగుచేసిన పేదరైతులు జిల్లాకలెక్టరువారికి అప్పీలు చేసుకొని, దానిలో కొంతభాగం సాగుచేసిరి. అప్పీలు పర్యవసానం తెలియకుండగా ఆ పేదరైతులపై 144 సెక్షన్ ప్రయోగించారు.

ఈవిధముగా చేయుటవల్ల ఫాసిస్టు దురాక్రమణను ఎదుర్కొనుటకు ఉత్సాహపడుచున్న పేదరైతు[illegible] ఉత్సాహమును కలిగించి ప్రభుత్వమువారు ఆహారోత్పత్తిని పెంపొందింపజేయుచున్నది. స్థానికాధికారుల చర్యలవలన ప్రజలలోని ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటనాశక్తి సన్నగిలుచున్నది.

కాబట్టి ప్రభుత్వమువారు యిటువంటి స్థానికాధికారుల అన్యాయపు చర్యలను అరికట్టి సాగుకు అనుకూలముగావున్న బంజరుభూములను స్థానిక పేదరైతులకు యిచ్చి వ్యవసాయమునకు కావలసిన పెట్టుబడిని ప్రభుత్వమే యిచ్చిగాని, కో-ఆపరేటివ్ బ్యాంకులద్వారా యిప్పించిగాని పేదరైతులలోని ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటనాశక్తిని పెంపొందింపవలసినదిగా కోరుచున్నాము. స్థానికాధికారుల ఈ అక్రమచర్యలను అరికట్టుటకై తాలూకా ప్రజలందరు, ఆ పేదరైతులు తలపెట్టిన ఆందోళనకు సహాయ, సంపత్తిని చేకూర్చవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

—గోకరాజు శ్రీరామదాసు,
తా॥ కాం॥ అధ్యక్షుడు.

## కందుకూరులో జరిగే జిల్లా రైతుసభ ఆగింది.

యీనెల 30 తేది కందుకూరులో జరుగవున్న నెల్లూరుజిల్లా రైతుమహాసభ కారణాంతరముల వల్ల ఆగిపోయింది. మరుతేది ముందు తెలుపుతాము.

—మహానందిచౌదరి.

## కోవూరుతాలూకా రైతుసంఘం

జూలై 12 తేది కూడిన కోవూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గసమావేశ ముఖ్యతీర్మానములు:

(1) 10-7-42 తేదిన అన్ని ప్రదేశములకూ సాగుపోసుకొనుటకు నీరు ఇస్తామనిచెప్పి, కొన్ని ప్రదేశములకుమాత్రం ముందుగా యిచ్చి ఆ కేశ ప్రదేశములలో 12-7-42 తేదివరకు కూడా నీరు యివ్వకయున్నారు. ఈలాంటి అన్యాయం జరుగకుండా విచారణజరిపించి దీనికి బాధ్యులైన అధికారులమీద తక్షణమే చర్యతీసికొనవలసినదిగా P. W. D వారిని కోరడమైనది.

(2) వాయకు నీరుయిచ్చినపుడు మితముగా వాడి మిగిలిననీరును రిజర్వాయరులోనే వుంచి సాగుబడికిగాను తే 20-8-42 దినాడు అన్ని ప్రదేశములకూ ఒకేమాటు సాగుబడి సాగువట్లుగా తుక్కుపనీరును ఉపయోగించునట్లు పి. డబ్లు. డి వారిని చూడవలసినదిగా కోరుచున్నాము.

(3) సాగుబడిరోజులు దగ్గరకు వచ్చున్నాయిగావున డెల్టాయేరియాలో రైతులకు లెక్కప్రకారను రావలసిననీరు సరిగా యివ్వక పి. డబ్లు డి. వారు యిబ్బందులు పెట్టుతారు. కాన అన్ని గ్రామములలోను రైతులు నీటిపారుదల కమిటీలు ఏర్పరచుకొని వారికి రావలసినన్ని నీరుసక్రమంగా తీసికొనుటకు పనిచేయవలసినదిగా కోరుచున్నాము. ఈకమిటీలు క్రిందిఅధికారులు పెట్టే ఇబ్బందులుపై అధికారులకు తెలియజేసినప్పుడు వెంటనే విచారించి సరియైనచర్య తీసికొనవలసినదియూ, వారికి కావలసిన యిన్ఫర్మేషను వెంటనే యివ్వవలసినదనియు పి. డబ్లు. డి. వారిని కోరుచున్నాము. యిట్టి గ్రామకమిటీలు ఆవశ్యకత తెలియజేసి కమిటీలను యేర్పరచుటకున్నూ, యేర్పడిన కమిటీలకు అవసరమైన సహాయము చేయుటకు యీ క్రిందివారిని కమిటీగా నిర్మించడమైనది.

యస్. రమణయ్య (అధ్యక్షుడు) బి. శేషయ్య, పి. శంకరయ్య, యస్. శంకరయ్య, యస్. రాఘవయ్య.

(4) బంజరుభూములను భూమిలేకనే స్వంతముగా వ్యవసాయముచేసుకొనువారికే సాగుబడి చేయుటకు అధికారమున్నదని ప్రకటించవలసినదిగా జిల్లాకలెక్టరుగారిని కోరుచున్నాము.

—కార్యదర్శి.

## మునగలపాళెం రై. సం. ఎలెక్షన్.

కాళహస్తితాలూకా మునగలపాళెం రైతుసంఘ యెన్నికలు 19 తేది జరిగి ఉప్పలపాటి యల మయ్యగార్ని అధ్యక్షులుగను, ఏ. గోపాలునాయుడుగార్ని ఉపాధ్యక్షులుగను రా. సరవ్వ నాయుడుగార్ని కార్యదర్శిగను యింక 7 మంది కార్యవర్గ సభ్యులుగను ఏకగ్రీవంగా యెన్నుకున్నారు.

—మా. వెం. సుబ్బానాయుడు.

## నె॥ జి॥ రైతుసంఘ యెన్నికలు.

20 తేది నెల్లూరుజిల్లా రైతుసంఘ సభ్యుల నామినేషన్లు పూర్తిఅయినవి. జిల్లాలో యెక్కడా పోటీలేదు. ఈ క్రింది 44 మంది సభ్యులు పోటిలేకుండా యెన్నుకోబడ్డారు.

నెల్లూరు తా॥ లో: (1) ఏ. సుందరరాజన్, (2) నెల్లూరు వెంకట్రామానాయుడు, (3) కాకుటూరు పీతారామిరెడ్డి, (4) పొనకా ముద్దుకృష్ణారెడ్డి, (5) మరుపూరు పిచ్చిరెడ్డి.

ఆత్మకూరు తా॥ (6) యం. శంకరయ్య, (7) తాళపరెడ్డి చంద్రశేఖర రెడ్డి, (8) పి. నరసింహం.

రాపూరు తా॥ (9) బేగా రామిరెడ్డి, (10) బి. పెంచలనరసారెడ్డి, (11) తూకలపాటి శంకరయ్య.

వెంకటగిరి తా॥ (12) వీరం రామనాథం, (13) పోలంరెడ్డి సుబ్బరామిరెడ్డి.

గూడూరు తా॥ (14) పి. వి. సుబ్బయ్య. (15) దూది పెంచలయ్య, (16) బి. శంకరయ్య.

నాయుడుపేట తా॥ (17) కోవూరు కాశప్ప దేవర.

కోవూరు తా॥ (18) అల్లూరు రంగయ్య, (19) బి. శేషయ్య, (20) ఈ. వెంకటశేషయ్య (21) కాకు సుందరరామిరెడ్డి, (22) ఏలూరు ఏకగిరి రామయ్య, (23) కిద్దారెడ్డి పెంచురెడ్డి.

కావలి తా॥ (24) అల్లంపాటి రామచంద్రారెడ్డి, (25) వంకేరు వరదారెడ్డి.

కందుకూరు తా॥ (26) కరపది శేషగిరిరావు, (27) రావి అచ్యుతనారాయణ, (28) రవి కుమారస్వామి.

కనిగిరి తా॥ (29) వి. వీరాంజనేయులు.

ఉదయగిరి తా॥ (30) గంగాచినకొండయ్య

పొదిలి తా॥ (31) మాకినేని వరసయ్య, (32) క. నరసింహారెడ్డి.

దర్శి తా॥ (33) రా. మహానందచౌదరి, (34) ఊట్ల పోలయ్య, (35) నుసుం మునలారెడ్డి (36) పీసల్ల యల్లమంద, (37) వాకివర్ల రామిశెట్టి, (38) కృ. శ్రీరామశర్మ, (39) ఇంటూరు వెంకయ్య, (40) వి. అప్పనాచార్యులు, (41) సువ్వల గంగిరెడ్డి, (42) రాచకొండ లక్ష్మయ్య, (43) సురం చెంచయ్య, (44) జి. వెంకటరెడ్డి.

నె. జి. రైతుసంఘ కమిటీ యెన్నికలు యీనెల తే 30 ది కందుకూరులో జరుగుతాయన్న ప్రకారం జరుగవు. తేది ముందు తెలుపబడును.

20-7-42 }
నెల్లూరు }

వి. అప్పనాచార్యులు,
ఎన్నికాధ్యక్షి.


వి. వి. నాయుడు & సన్సు
బుక్ సెల్లర్సు, నెల్లూరు.

బ్రాంచి: ట్రంకురోడ్డులో

మా పుస్తకాలషాపుబ్రాంచిని, ట్రం. రోడ్డులో చతుర్వేదుల బిల్డింగులో స్థాపించినాము. మీకు కావలసిన అన్ని పుస్తకాలు మావద్ద దొరకును.

వి. వి. నాయుడు & సన్సు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారుచేయబడి యున్నవి. తెలిపి ఆర్డరయిస్తే వెంటనే చేసి యివ్వబడును.



ఒకసారి "వెల్కమ్ బీడీ" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్టత మీకు తెలియగలదు—

పక్షవాతమునకు-
ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘముగా పనిచేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈక్రూర వ్యాధినుండి విముక్తులుగండి.
వారం మందు 5—0—0
డాక్టరు బొమ్మాకేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు




యస్. కె. వేలు & సన్సు
(గడియారాలు - కంటిఅద్దాలు)
ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ఫ్రేములు అన్ని మావద్ద దొరుకును.
యస్. కె. వేలు అండ్ సన్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

ధాతుపుష్టికి, శక్తివర్ధకము
మదనమంజరి మాత్రలు
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్న స్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు 1.
రమణీవిలాసిని వటిక
దారుణశక్తిని వృద్ధిచేసి, బలహీనులను, వృద్ధులను వివాహితవితములోని సౌఖ్యమును పొందజేయుచున్నవి. డబ్బీ రు. 1.
మదనమంజరి ఫార్మసీ, రైవాబజారు, మదరాసు
నెల్లూరు: ఆర్యక్ ఫార్మసీ, ట్రంకురోడ్డు
కావలి : ఓరియంటల్ స్టోర్సు

# రంగాగారిమీద పి. సి. జోషీగారి అక్కసు

— కె. అమ్మయ్య.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు కె. అమ్మయ్య, ఇలా వ్రాస్తున్నారు.

ప్రజాశక్తిలో మొన్ననే బిహాటాలో జరిగిన కిసాన్ సభను గురించి పి. సి. జోషీగారు వ్రాసిన వ్యాసాన్ని ప్రకటించారు. కిసాన్ సభ రాజకీయాలు చర్చించబోయి రంగాగారిమీద వారికుండే అక్కసు అంతా వెళ్లబోసుకున్నారు. వారు ఆ బిహాటా సభకు ఆహ్వానింపబడడమే ఒక గొప్పగాను, దానికి హాజరయినవారిలో 300 మంది కిసాన్ యువకులు వారిముఠాలో చేరుటకు వత్తిడిచేస్తున్నట్లు ముఖ్యమైన రాజకీయ సమస్యలమీద దీర్ఘచర్చలు చేస్తున్న వందలాది యువకులు వీరినిచూచి వడి వప్పుడు లేకుండ నోరుమూసుకున్నట్లు - చెప్పడం దగ్గరనుండి వారిపార్టీ తోడిసభ్యులయిన వారిని "రోమన్ సెనెటర్లు" అని తెగపొగుడుతుంటూ వారి సహజస్వోత్కర్ష ధోరణిని వెలిబుచ్చారు. అయినా, అంతవరకు యెవ్వరికేమి బాధ లేదు. వ్రాసినవ్యక్తి, ఇప్పుడే శ్రామికవిప్లవం (Proletarion revolution) తీసుకురావాలెనని చెప్పే పార్టీనాయకుడు. మొదట అ|| భా|| కిసాను సభా స్థాపనకు ప్రయత్నింస్తుంటే అడ్డంకులు కల్పించినది యీము వారే. అన్నింటిని ఎదుర్కొని కిసాన్ సభను స్థాపించి, విజయవంతమైన కార్యక్రమంతో సాగిస్తున్న ఆ చార్య రంగాగారిమీదనా యీ వ్రాతలు! రంగాగారిమీదయున్న అక్కసును వెళ్లబోసుకోవడానికి తప్పితే యీ ప్రకటనలో మరేవుద్దేశ్యం కాని, అవశ్యకత గాని లేదని తెలుపుతుంది యీ ప్రకటన సారాంశమే! దీనిలో వ్యక్తిగత దూషణలు, నిరాధారమైన నిందలు, తప్పితే రాజకీయపు విమర్శనయే లేదు.

ఒకచోట "ఒక రెక్క యీ విధంగా కత్తిరించబడింది" యింకొకచోట "డొంక తిరుగుడు అర్గ్యుమెంటులు" అని వ్రాశారు. యీ యుద్ధము "ప్రజాయుద్ధం" జాతీయైక్యత కొరకు పాకిస్థాన్ మొదలగు రాజాభిప్రాయములను బలపర్చాలి, గాంధీగారు తీసుకురాబోతున్న ప్రజాఉద్యమాన్ని సంపూర్ణంగా యెదిరించాలి; క్రిప్సు రాయబారం భగ్నమగుటకు కాంగ్రెసు కూడా కారణం. అనే ముఖ్యమైన యీ జోషీ మహాశయుల తీర్మానాలు. ఒక్కటికూడ వచ్చిన డెలిగేట్లచేత ఒప్పించలేక శృంగభంగ మయినందులకా! "ఒక రెక్క కత్తిరించ బడింది."

అర్గ్యుమెంటులు అర్థంకానప్పుడు, అర్థమైన సమాధానం చెప్పలేనప్పుడు "డొంక తిరుగుడు అర్గ్యుమెంటులు" అని తప్పుకోవడం అనే సూత్రాన్ని అమలుపరిచారు జోషీగారు!

యింకా "బంకింబాబు రోమన్ సెనేటర్‌లాగాను, పతిత దేశభక్తుడైన రంగాగారు జాతీయ ఆత్మరక్షణను కించపరిచే వాదనలు" అని వీరిద్దరు పోల్చారు. పైన చెప్పారు యీ డొంక తిరుగుడు అర్గ్యుమెంటులని. ఆ సూత్రం ప్రకారం "పి.సి. జోషీ లెనిన్ అయితే, భారతదేశం రష్యా అయితే" అనే కమ్యూనిష్టులు పాడుతున్న పాట తనసూత్ర ప్రకారం బంకింబాబు రోమన్ సెనేటర్ కావచ్చు. రంగాగారు జాతీయ ఆత్మరక్షణ కించపరచాడా అనేది అందరికీ తెలుసు. కేవల యుపరిస్థితులను మరచిపోయి, రష్యా యుద్ధంలో గత 6 నెలలకు, యిస్లాంనులలో వీరి వైపెత్తనం చేసేవారినుండి తాఖీదు రావడంతోనే హఠాత్తుగా "ప్రజాయుద్ధమని" కేక వేయడంద్వారా! ఎవ్వరికి జాతీయత లేకుండా పోయింది అందరికి తెలుసు!

80 వేల రైతులను ఎదురుచేసుకొని అర్గ్యుమెంటులతో కాలం గడిపాడు రంగా" అందరికీ తెలుసు. అర్గ్యుమెంటులతో సంతృప్తి చెందే దెవ్వరో, గంటకూడ తీరిక లేకుండ రైతు కూలీలమధ్య అదేపనిగ శ్రమపడి తిరుగుచున్నది ఎవ్వరో, కాగితాల్లో వ్రాసికొని విప్లవ కార్యక్రమం పూర్తి అయినదని సంతృప్తి చెందేదెవ్వరో, విప్లవానికి నిర్మాణాయుక్తంగా పనిచేసేదెవ్వరో, అందరికీ తెలును. కిసాన్ సభ పున్యావంటు 80 వేలమంది రైతులను ప్రథమపర్యాయంచూచి జోషీగారు ఉబ్బి తబ్బిబ్బులయ్యారు. ప్రతినిత్యం వేలమంది రైతులతో చర్చించే రంగాగారికేమీ కొత్తలేదు.

"తనవెంట పెట్టుకొచ్చిన ముగ్గురు ఆంధ్ర ప్రతినిధులు తప్ప ఇంకెవ్వరు తనకు ఓటు యివ్వరని తెలియదు కాబోలు! ఇకకూడ వారి పుత్రాపేతారే! వ్యక్తిగతంగమాత్రం తనకెవ్వరు ఇవ్వకపోవచ్చు. అయినా వ్యక్తిగతంగా రంగాగారికేమీ వుద్యోగాలు అక్కరలేదు. వారి రాజకీయ ధోరణికిమాత్రం మెజారిటి వస్తుందని తెలును. ఆ విషయం ప్యాసుకాబడిన తీర్మానమే తెల్పుచున్నది. ఎవ్వరిరాజకీయ ధోరణికి హెచ్చుబలమున్నది.

"బాబూ! పన్ను కిసాన్ నాయకులను దింపేసివ్వండి. ఆ కిసాన్ ప్రజలమధ్య పడనివ్వండి." పాపం జోషీగారు ప్రజలమధ్య పడటం యిదే ప్రథమం కాబోలు?

"అబ్బా! యింతకాలం ఉట్టిపడే రైతు ఉద్యమానికి వ్యతిరేకంగా ఒక రంగా వ్యక్తిత్వ బలముతో ఎంతకాలం వృధాపుచ్చుతున్నాడు!"

అబ్బ! ఎన్నాళ్లకు గ్రహించాడు పరాయం బరంతో కాలం వెళ్లబుచ్చడం వ్యర్థమేనని. 1920 నుండి 1934 వరకు కాంగ్రెసు బూర్జువా సంస్థయని కాంగ్రెసును ఖాళనంచేయండం, పట్నవాసి దానిలో చేరకుండాను, శ్రామిక విప్లవం యిప్పుడే రావాలని దబ్బాలుకొట్టడం, పుస్తకాల quetations తో కాలం వెళ్లపుచ్చటం రంగాగారికి అలవాటులేదు.

కారణం చూపెట్టకుండా, అర్గ్యుమెంటు లేకుండ యితరపార్టీలవారిని అతడు బూర్జువా, యితడు రెనిగేడు (Renegade), అతను ఫాసిస్టు, యితను రేక్ (Rake) అని రాజకీయ నిఘంటువులో పదాలన్ని ఏరి ప్రతివారిమీద లేనిపోని నిందలు మోపడం వీరికలవాటు. వీరి రహస్య పత్రికలన్నీ యిందుకే ఉపయోగపడ్డవి. అయినను యీవిధంగ యితరులనుతిట్టి ప్రతిష్ట సంపాదించుకుందామని చేసిన ప్రయత్నములన్నిటిలో విఫలులయ్యారు. యిప్పుడు యీ జోషీగారి ప్రకటనను బట్టి బిహాటాలో పొందిన పరాజయాన్ని కప్పిపుచ్చుకోనేదానికని ఎవరికైన విదిత మౌతుంది. యిలాంటి విమర్శలు విప్లవానికి దారితీస్తవో, విప్లవ వ్యతిరేకతకు మార్గమౌ ఒక్కసారి చర్చించుకొని, అర్థంచేసుకొని యిప్పటినుండైన వ్యక్తులను తిట్టేదానిలో యున్న ప్రతిభను విప్లవయుక్తమైన కార్యక్రమాల్లో చూపెట్టవలసిందని చెప్తూ ముగిస్తా.

— —

# రైతు నిర్వేదము

—నారపరెడ్డి రామిరెడ్డి.

కలమును కాగితంబుగొని కమ్మనిపద్యము వ్రాయు చేతులన్
హాలమును ముల్లుగఱ్ఱగొని 'అఱ్ఱ'సిఎద్దులతో లకోంచు భూ
తలమును జీల్చి పైరునిడి, తత్ఫలితంబున పొట్టబూడ్చుకో
గలిగితినంచు సంతసమెగాని కవిత్వము నీడదుఃఖమా.

ఎద్దులుక్రొత్త, సేద్యమున కేనును నూతన సేద్యగాడనే
బ్రద్దలుబ్రద్దలై పగులవారిన అఱ్ఱులకాడిమోపగన్
వద్దనపల్కరాక బసవన్నలు చిక్కులువెట్టుచుండ్రి మా
యిద్దరి భాషలోన వచియించిరి బాధను జెల్పుభావముల్.

పదనునరేగి ఎండలకు బాగుగనెండిన దుక్కిగడ్డలే
పదునగు కత్తులట్లు మృదుపాదముదాకియు నెత్తురోడ్వగన్
కదలగలేక బాధపడు నాకయినేను విచారమందునా!
వదలనిమిత్రులైన బసవన్నలబాధలగాంచి యేడ్వనా!!

మాటలెరావుగాని మన మానవజాతికిగల్గు తెల్వి నే
పాటి, పవిత్రధేనువుల బంగరుబిడ్డల తెల్వి ముందు; వే
యేటికి నమ్మినన్ అనువులిచ్చి కృతజ్ఞతజూపు, రైతు లీ
నాటికి బ్రావుగంజి యయినన్ వృషభంబుల కష్టభాగ్యమే.

కాలముమారె యీయినుపకమ్మికి రేకుకు బంగరట్లు యే
కాలమునందులేని ధరగస్గెను, రైతులధాన్యమన్న కం
ట్రోలని గోలపెట్టి దిగద్రొక్కిరి. పాఱయు కర్రు లేక నే
హాలికుడైన జేయగలడా వ్యవసాయము నీవసుంధరన్.

పడమటిగాలి మెండలకు ప్రాణులు తందరజెందుచుండగా
పిడుపకబిడ్డలట్లు తను బెంచినయెద్దుల కష్టపెట్టి తా
బడీయు శ్రమంబు నష్ట ధనవంతులకొట్లను నప్పగించియున్
కడుపునుమాడ్చుకొన్న కవిగాసికి ప్రాణములేపియుండునే!

# ఆస్తి పరారుకాకుండా నోటీసు

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా కోవూరు గ్రామం వేపూరు పాంబశివపిళ్లెగారి కుమారుడు బాలకృష్ణపిళ్లె అను నేను యిందువల్ల ప్రకటన చేయడమేమనగా:- 17-7-42 తేది జమీన్ రైతు పత్రికలో పై పాంబశివపిళ్లెగారు ప్రకటించిన విషయములు యావత్తు అసత్యములు. నేను నా మాతమ్ముడు సుబ్రహ్మణ్యంపిళ్లెగారిని యెప్పుడు సుఖపుట్టలు పెట్టించిలేదు, పెద్దవడత పడిచినలేదు. మా కుటుంబమునకు వుండుకున్న యీయాస్తి మాతండ్రి పాంబశివపిళ్లెగారి స్వార్జితము కాదు. మా తాతగారిఆస్తి కొంతయున్నా, కేవలం ఆయువత్యాగ్యత అర్జించిన ఆస్తి కొంతయున్న అయిపున్నది. అదిగాక భావు కళ్లపిళ్ల అను మైనరు కుమారుడున్నాడు. మాతండ్రి పాంబశివపిళ్లెగారు యేదుద్దేశముతోనో లేక పెద్దవారగుటచే మతిస్థిమితములేకనో కల్పితమైన విషయములు కనుపరచినాడు. మా కుటుంబమునకు యిప్పటికి షుమారు 40 వేల రూపాయలకు స్థిరాస్తులున్నవి. యేలాటి అప్పులున్నూ లేవు కాబట్టి మాతండ్రిగారు మా అనుమతిలేనిదే చేయు అప్పులు గాని, ఆస్తి పరాధీనములు గాని యేమిమాత్రం చెల్లనేరవు. యిప్పటికి కుటుంబములో యెవరంగాని యేలాటి అప్పులు చేసిందిలేదు. ఈ విషయం అందరికి తెలియుగలందులకై ప్రకటించవలసివచ్చినది.

కోవూరు }
18-7-42 } వేపూరు బాలకృష్ణపిళ్లె.

# నెల్లూరు సబ్ కోర్టులో

O. S. No. 41 of 40.

Between:—

గింజావల్లి కాంతమ్మ ... వాది.

AND

5. గింజావల్లి నాగరత్నమ్మ } ప్రతి
6. ,, సుబ్రహ్మణ్యం వగైరా } వాదులు.

వాది కోర్టులో 5-వ ప్రతివాది అయిన గింజావల్లి నాగరత్నమ్మ, 6-వ ప్రతివాది అయిన గింజావల్లి సుబ్రహ్మణ్యంగారల మీదనున్నూ, యితర ప్రతివాదుల మీదనున్నూ డిక్లరేషన్ వగయిరా పరిహారములకు దావా చేసియున్నారు. సదరు 5, 6 ప్రతివాదులు గింజావల్లి నాగరత్నమ్మ, గింజావల్లి సుబ్రహ్మణ్యంగార్లకు ఎన్నిసార్లు నోటీసులు పోయినను జారీచేసుకొనలేదు. యిప్పుడు యీ నెంబరున్న 30-8-42 తేదీకి వాయిదా వేయబడియున్నది. సదరు తేదివాడు 10 గంటలకు; సదరు 5, 6 ప్రతివాదులు కోర్టులో హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల వారల పరోక్షములో విచారించి తీర్మానించబడును.

టి. వి. శివరామయ్య,
వాదిప్లీడరు.

# హిందీవిద్యాలయము

●

ప్రతిదినము ఉదయం 6 గం|| నుంచి 7 వరకు హిందీ నేర్పబడును.

వివరములకు:-

'జమీన్ రైతు'
నెల్లూరు.

For cheap and reliable
Visit: SHOPPING
G. Chelvapilla Chetty & Sons,
Nellore.

# జమీన్ రైతు

**24-7-1942**

## పినాల్టీలు

ఒకమూల ప్రభుత్వంవారు ఆహారపదార్థాలు ఎక్కువ పండించమని ప్రోత్సహిస్తుంటే, క్రిందిఅధికారవర్గంఅధోరణిని గమనించకుండా ఒకమూల రైతుల మీద విపరీత పెనాల్టీలు విధించడం శోచనీయం.

గత ఫసలీలో నెల్లూరు, కోవూరు డెల్టా తాలూకాల ఈపినాల్టీలు విపరీతంగా విధించారు. ముందుగా సాగుబడి చేశారనీ, ఉత్తరువులేకుండా నీరు పారించుకున్నారనీ, పర్మిషన్ లేకుండా రెండవకారు సాగుబడి అయిందనే మొదలైన కారణాలతో పినాల్టీలు విధించారు. మరోవిచిత్రమేమిటంటే ముందు సంవత్సరం చేసిన రెండోకారు, ఈ ఫసలీ లెక్కలలో ప్రథమ కారుక్రింద నమోదయి వుంటే అది ప్రథమకారమకొని, ప్రభుత్వం విధించిన తేదీకంటే ముందుగా సాగుచేసినట్లు నిర్ణయంతో అపర్మిషనుకారుకుగూడా పినాల్టీ విధించడం ఎంత గుడ్డితనమో చూడండి.

ప్రభుత్వంవారు ఈపన్య ఈపినాల్టీలు ప్రత్యేకంగా తగినంత కారణాలు లేకుండా విధించరాదనీ గూడ ఉత్తర్వు చేశారు.

కావున ఈరెండు తాలూకాలవారును, యితరులును తగిన ఆందోళనచేసి ఈ పినాల్టీల విధింపును ప్రభుత్వదృష్టికి తెచ్చినయెడల తప్పక ప్రభుత్వంవారు వీటిని తొలగించగలరు.

రైతాంగంలో ఏమాత్ర చలనంలేదు. ఇది మన తప్పు, అనుకుంటారేగాని కృషిచేసి దీన్ని తొలగించుకుందామనే ఉద్దేశ్యం ఏమాత్రం లేదు. ఈ దినాల్లో ప్రజాశక్తివల్ల ఎట్టి దుర్ఘటమ కార్యాలుగూడా సాధించవచ్చు. కాని కృషిలేకుంటే ఏలా ఫలితాలు చేకూడతవి?

నెల్లూరు, కోవూరు తాలూకాల్లో బడా బడా రైతులున్నారు. నాగరికవంతులు, విద్యావంతులు ఎందరో వున్నారు. జిల్లాబోర్డు మెంబరు పదవికో, పంచాయతీబోర్డు మెంబరు పదవికో అయితే పోటీలమీద పోటీలు, వ్యాజ్యాలమీద వ్యాజ్యాలు, హైకోర్టుదాకా పోట్లాడగలరు గాని, రైతుసంఘమంటే, రైతుసేవంటే ఎవ్వరూరారు. ఇది చాలా విచారకరం.

ఇంకిటనైనా రైతులు జిల్లాలోని రైతుసంఘాల్లో చేరి, సంఘాలద్వారా తమకష్టాల నివారించుకోవడానికి ప్రయత్నించాలె. పినాల్టీల విషయంలో ఏఏ గ్రామానికి ఎంతెంతపినాల్టీ విధించింది జిల్లారైతుసంఘానికి తెలిపి, జిల్లా రైతుమహాసభను వెంటనేసమావేశపరచి, తగిన ఆందోళనచేసి ఈ పినాల్టీల విధింపును తొలగింపచేసుకొందురని జిల్లా రైతాంగాన్ని హెచ్చరిస్తున్నాము.




విమర్శకుడు

### వెంకటగిరి రాజకీయసభ

సీ॥ ఒకవాడు రైతు, శ్రామికకోటి, వర్తకేయ - మాటనలుబడివాల్లు చాటివారు
కాశీశ్వరుని పత్రిక కారుకూతలరిట్టి - పెదబట్టి గెంటంగ దొడగివారు
హరికథచెప్పు ముమ్మరులైన పోకిర్లు - పనుల ప్రజపై తోలబారినారు
భారతీకవి సభాస్థలిమాట్లాడ - సురపెట్టి రాళ్లతో గొట్టినారు
అట్టి వెంకటగిరి పట్టమందు నేడు
పరమ శాంతంబుగా సభ జరిగినన్న
కారణంబది ఎవరు చెప్పంగగలరు? కాల
గర్భాన యింకేమి గాంచగలమొ
కటికచీకట్లంకరాను! కల్యాణరామ!

### సభకురాని పెద్దలు.

మంత్రి గోపాలయ్య ప్రకాశంపంతులమీది అయిష్టంతో రాలేదేమో?

సర్దార్ హనుమారెడ్డి అనారోగ్యం, తమ్ముడితో పార్టీ, ప్రకాశంపంతుల ఆజ్ఞప్రకారం నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులైనందువల్ల రాలేదేమో?

విశ్వసనీయత, సతతతాంబూలధారి, అమిత సలహాకర్త అయిన, ఇంద్రగంటి "చేతకాలేదో" చిల్లిగవ్వయిన వల్ల రాలేదేమో?

ఓబయ్య ఎప్పుడో రాజీనామా జిల్లాబోర్డు ప్రెసిడెంటు పదవికోసరం యిప్పుడే ఎందుకని రాలేదేమో?

దువ్వూరుబల్లయ్య తనపార్టీ 11 ఓట్లు చాలవనుకొని రాలేదేమో?

బత్తిన పెరుమాళ్లయ్య "భగవంతునిమీద భారంవేసి" రాలేదేమో?

వైస్‌ప్రెసిడెంటు చెంచురామయ్య కుమార రాజావారిది (వెనకటి మాటలేండి) బండి తప్పిపోయినందున రాలేదేమో?

లేబూరు సుబ్బరామిరెడ్డి అవసరంలేదనుకొని రాలేదేమో?

★

సభకు అనేకహృదయాలు కలిశాయి. వైశ్య యువజనసంఘము హృదయపూర్వక సానుభూతి తెలిపింది. కటిక పేని సోదరులుగూడ ఉత్తరాది నుండి వచ్చారు. ఇంతెందుకు ఎక్కడైనాగూడ—

"నగరో, ఏలుగో, గుజ్జమోలేక వివ్వాణంబులో కారులో"

ఎం గావలనువ్వా రెడీ అన్నదట.

దానికి కాంగ్రెసేమన్నదో తెలుసా!

"బడుగెక్కడ, కాగులెక్కడ, మహా భారంబులో వాహనం"

బులెక్కడ? మాకెందుకులేండి, అన్ని సరుకు బాటు చేసుకున్నామన్నదట. అంటే— అందరి సానుభూతి సహాయాలుండినవని చెప్పడానికే ఈ ఉదాహరణం చెప్పవలసివచ్చింది.

### కాలేజి రాజీనామాలు

అసలు ఫస్టుగ్రేడ్ కాలేజిచేయడం రాజాకు యిష్టంలేదు. ఎందువల్లనంటే డబ్బు తాము యివ్వడానికి కాదు. వరొకరు యిస్తే తమ ప్రతిష్టకు నామూషీ. అందువల్లనే కమిటీ తమచేతికిస్తే, సెక్రటరీపని వేదాంతాచార్యులవారి బల్లమీద నడిచితే, సర్వాంగ శ్రేయంచేయవచ్చు. ఈ మకర చిక్కులకంతా కారణం అదే. దాన్ని కప్పిపుచ్చడానికి దండాయుధపురాన్నుంచి ఎన్నో సర్క్యులు చేస్తున్నారు. అవి నమ్మి మన అమాయిక ప్రజలు ట్రంకురోడ్డులో ఏమేమో గప్పాలు గొడుతున్నారు. దండాయుధపురంలో ఇంద్రజాల, మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమారది విద్యలు అనంతంగా వున్నాయినాయినా! దీని యదార్థ అవతారం మీకళ్లముందు కొచ్చి తాండవిస్తుంది చూస్తుండండి ఎందుకు త్వరపడతారు.

కాలేజికమిటీనుండి రాజాగారిసభ్యులు నలుగురిలో 3 గ్గురు రాజీనామాయిచ్చారు. దీనిరూపనామక్రియలు నర్సేశ్వరాటు జర్పిద్దాం.

"రాజాగారు ఈకాలేజిసంబంధం వదులుకొని నాయుడుపేటలో అగ్రికల్చరల్ కాలేజి పెడతారు" అని వెంకటగిరి తీర, కాశీలు, గానం చేస్తున్నవి.

అది నిజమైతే మా పూరా ఆ మీ రాల వరిపోయినట్టే. కర్మాత జేవ - కర్మాత.

### పబ్లిక్ ప్రాసిక్యూటరుకన్య

మా లెకొండారెడ్డిగారు ఈ మొకు విడాకులిచ్చారు. అంటే రాజీనామా పెట్టినారు. ఇక ఈకన్య ఎవర్నివరిస్తుందో? సమర్థుడైనా ఆమెమీద యిచ్ఛలేనిమనసు. విశ్వనాథరావును వరిస్తుందా? కల్ల. వెంకటసుబ్బనాయుడు నాకొద్దు బాబో అంటుంది. పున్నయ్య 50 ఏండ్ల వృద్ధుడు. మాడేండ్లకుపైన కాపరంచేసే అదృష్టం లేదు అంటుందేమో? శ్రీనివాసులునాయుడు, రెడ్డిగారిపద్ద అన్నివిషయాలు నేర్చుకున్నాడు కాని "నీవుబాలుడివిబతికుంటే అవలచూస్తాము"ని పేకేతిప్పుతుందేమో? ఇక గాలిస్తే శ్రీహస్తిని పేట ఒక్కడికి సంగం రామయ్య కనుపడుతున్నాడు. 40 ఏండ్ల వయస్సు. నల్లగావున్నా చక్కనిరూపం. కవి, గాయకుడు, జర్నలిస్టు, వడియారిష్టు (అంటే ఊహా సామ్రాజ్యనిర్మాత - టీక:- ఆకాశసౌధాలు నిర్మింపగల ప్రజ్ఞాశాలి అన్నమాట) క్రిమినల్ కోర్టుల వ్యవహారమంతా ఆగమ్యనిమాదర "దిగ్రాని గజ్జింపడేది"నవాడు, ఊపరియోగి పొన్నలూరు లక్ష్మినర్సారెడ్డిచేతులలో లోకవ్యవహార ధర్మజ్ఞత నేర్చుకున్న ప్రజ్ఞాశాలి; వీరిని కాదంటుందా?

### హిందుసభ ప్రకటన

ఏమో అపోహలొచ్చాయని ఈనాడు" కేసరిలోని యితరవిషయాలకు మాకు సంబంధం లేదు" అని ప్రకటిస్తున్నారు హిందూసభవారు. సంతోషమే!

ఆంధ్రప్రజలో ఏసంవత్సరంనాడో కేసరిపత్రికతో పి. వి. సుబ్బరావుకు సంబంధంలేదు. అంతా హిందూసభవారిదే. సుబ్బారావుకు నెలకు ఏదో జీతం యిస్తారని ప్రకటించినప్పుడు గప్‌చిప్ అని పలుక్కుండావుంది, అపోహలు ప్రబలినవని ఇన్నిదినాలకా సమాధానమిచ్చుట?

కావున అపోహలు నిజమైతే అసలు అపోహ పడ్డవారితప్పుగాదు యిది. ఇన్నికోజాలు పలక్కుండా ఉండిన హిందూసభవారిదేతప్పు, తెప్పన్నరు. సరే! కేసరిలోని యితర విషయాలకేనా, లేక కేసరి పాలసీతోగూడా హిందుసభవారికి సంబంధం లేదా? జవాబు చెప్పండి.

### పినాల్టీలు

ఏ ఏ గ్రామంమీద ఎంతెంత పినాల్టీలు వేసింది, ఏ ఏ సందర్భంలో వేసింది, జిల్లా రైతుసంఘ సెక్రటరీకి పంపండి. ఇందునుగూర్చి రైతుసంఘంవారు ప్రత్యేక శ్రద్ధ పుచ్చుకోబోతున్నారు.

### బుచ్చిడాక్టరు

కర్సని వైనపడతాడనీ, పేదలకుహితం చూడడనీ, కంప్లెంట్లు వస్తు వున్నాయి. డాక్టరంటే దేముడు ప్రాణాన్నిచ్చేవాడు. ఎజ్జవర్త్యమంటే ఇకా పరిసాధక మైన వృత్తి. నిర్విరోగం చేసుకోవడమే కావాలె.

కాగిన నందుకంటే మంచిమాటే ప్రతికిస్తుంది, కష్టమంటే ఎవరొస్తారు చెప్పండి! సార్, యిక నైనా ఆప్రవృత్తి మాన్పుకొని పేదాలక్కలమెంగ్ల ఆనుకూల్యాన్ని మారగొనమని తూపార్థన.

(కొరవ రేవ పేటలో)

## ఇష్టాగోష్ఠి

రంగాగారి వాదాన్ని విమర్శించబోయి విషయపటిమలేక వ్యక్తిద్వేషంలోకి దిగి రంగాగార్ని విమర్శించాడా అనిపిస్తుంది జోషీగారి వ్యాసం చదివితే. పెనక అందుకు లేసి వనితేసినా నేటిరాజకీయ దృక్పథంలో కమ్యూనిస్టులధోరణికి వీరికి మా స్థిమిత అంతరం ఏర్పడ్డది. నేటి కిసాన్ల అభిప్రాయమే రంగాగారు మాట్లాడేది. అంటే రంగాగారి అభిప్రాయం ఈ దేశపరిస్థితుల ననుసరించింది, కమ్యూనిస్టుల అభిప్రాయం అంతర్జాతీయ తత్వాన్నిబట్టి నడిచేది. కాఫున నేటి పరిస్థితులబట్టి రెండు ధోరణులు వేరుగా మారడం సహజమే. కాబట్టి అభిప్రాయాలుభేదించినంతమాత్రాన వ్యక్తులను ఈలా విమర్శించడం, కాదు. తిట్టడం, జోషీవంటివారికి తగనిపని.

○ ○ ○ ○ ○

రాజాజీ పార్టీనాయకత్వానికి, శాసనసభ్యత్వానికి రాజీనామాయిస్తే, స్పీకరు సాంబమూర్తి కాంగ్రెసుసభ్యత్వానికిగూడా రాజీనామా ఇవ్వడం విచారకరం. ఆంధ్రదేశంలో సాంబమూర్తి, ప్రకాశంపంతులు కలిశారంటే ఆగస్త్యమతారం అవుతుంది. జమీన్దారీ రిపోర్టు సందర్భంలో సాంబమూర్తి, ఆ రెండాడే లేకపోతే ఏమయ్యేదో? ఆలాంటి సాంబావతారాన్ని పంతులు గోల్పోవడం లేనానికి చెప్ప.

## నెల్లూరు ముచ్చట్లు

(4-వ పేజీ తరువాయి)

### దర్శి ప్రోగ్రాం మారింది

రంగాగారు, జి॥ బో॥ ప్రెసిడెంటు, 28, 29 తేదీల దర్శి ప్రాంతం సంచరిస్తారనీ, 30 తేదీ కందుకూరులో జిల్లా రైతుసభకు వస్తారని ప్రకటించబడిన ప్రోగ్రాం అంతా మారింది. సభకూడా ఆతేదీ జరగదు. కర్నాటి—

### స వ ర ణ లు.

3-7-42 తేది జమీన్ రైతు 4 పేజీ 4 వ కాలంలో ఇతరకేసులుఅనే హెడింగుక్రింద ప్రకటించిన కనుమూరు కేసువిషయం పొరపాటు—

కనుమూరులో ఆల్లాడివారి గుమాస్తాకును, అక్కడ రైతులకును జరిగిన పైరివేటు కేసు విషయంలో పోలీసులు విచారించి కొందరు రైతులమీదను, కోవూరువాస్తవ్యుడు యర్రంరెడ్డికోదండరామిరెడ్డిమీదను పోలీసులు కేసుపెట్టారు. ఆల్లాడి కృష్ణస్వామయ్యగారి అన్నగారగు సుబ్రహ్మణ్యంగారు ఆవూరికి వచ్చినప్పుడు రైతులు చెప్పకోగా అభిమానించినన్ని, గ్రామంలో వైమనస్యాలు పెరగకుండా చేసే ఉద్దేశ్యంతోనున్నా సదరు కేసు విచారణ జరగకుండా ఆపవే వీవదిగా సుబ్రహ్మణ్యంగారు డి.యస్.పి. గారికి వ్రాశారని తెలుస్తున్నది. అంతేగాని ఆకేసు ఆల్లాడి కృష్ణస్వామయ్య గారికిగాని, వారి అన్నగారగు సుబ్రహ్మణ్యంగారికిగాని, వారి ఎస్టేటుకుగాని సంబంధించినదికాదని తెలుస్తున్నది.

*

10-7-42 జమీన్ రైతు 4-వ పేజీలో ప్రకటించినట్లు చక్కెరబస్తాల విషయంలో చుండూరు నరసింహంగారు రిపోర్టుచేసినది దోర్ణాదుల శేషయ్య అంగటివారిమీదకాదనీ, సదరు శేషయ్యగారి బావమరిది గుర్రం సుబ్రహ్మణ్యంగారి మీదనని తెలుస్తున్నది.

### టపుక్

రఘుపతి నాయుడుగారి పోటో, కె. వి. రెడ్డినాయుడుగారు 28 తేది సా॥ బహిర్గతం చేస్తారు. గోపాలయ్య అధ్యక్షులు. —ఇ. చెంచయ్య.

---

### నాయుడుపేట వార్షికోత్సవం

హరిజనహాస్టలు వార్షికోత్సవం 22 తేది కోదండరామిరెడ్డిగారి ఆధ్యక్ష్యాన చక్కగా జరిగింది.

కాళంగి, మంజులూరు, కమతం, కనుపర్తి, తేనాటి, రంగాచార్యులు, గారలు మాట్లాడిరి. బిల్డింగ్ ఫండుకు జి. బో. స్థలమిస్తాననన్నది. ముంజులూరురాజా రు 500 లు యిస్తానన్నాడు. ఇంకా నే విరాళాలు వచ్చేఆశ కొడుతున్నది.

హరిజనవిద్యార్థుల డ్రామా రంగాచారిహోటలు పడమాటిరి రులిగా ఉన్నది. ఇంతే సంగతులు.

—కొనుడు.

### గుజ్జాల హత్య

తాలూకే నెల్లూరు, నాంకే పెదచెరుకూర్లో 21 తేది రాత్రి చెన్నారెడ్డి కోదండరాంరెడ్డి తాలూకు పెద్దగుర్రాన్ని బరిశతో పొడిచారు; పిల్లను బిస్కిల్లాఅనివరికారు. పెద్దగుజ్జం మధ్యదారిలో నే వీరస్వర్గం అలంకరించింది. పిల్ల ఆసుపత్రిలో 3 కుట్లు కుట్టించుకొని అమ్మా, నాయనా, అని మూల్గుతున్నది పాపం! ఈ ఘాతి జరిగిందనుకోలు ఆదినారాయణరెడ్డితోట ఆనే కనుక్షేత్రంలోనట. నెల్లకొండ రమణుడు అరెష్టైనాడు— —వార్తాహరుడు.

### పైదాపురం పోస్టులో గడిబిడ

పంచాయితీ సేవింగ్సు లెక్కలో రు 400 లు తేడా. పోస్టల్ మాష్టరింటు పైదాపురంవెళ్ళి లెక్కలు పట్టుకున్నాడు. "శ్యామలాయాక్టి" తర్వాత—

### రెండుతలలు నాల్గుకాళ్లు

ఆల్లూరు ఆసుపత్రిలో 22 తేది హరిజన నల్లమాలకోటమ్మకు రెండు తలలు, నాలుగుకాళ్లు, నాలుగుచేతుల (చతుర్భుజాడు) మగశిశువుపుట్టి పదిగంటలసేపు ఆల్లూరు వైభవాన్నంతా నాలుక్కళ్లతో చూచి కీర్తిశేషుడైనాడు. వీరి రెండు ఆత్మలకు, చతుర్భుజ, చతుష్పాదాలకు, శాంతి గలుగుగాక. ఓం. శాంతి శ్శాంతిః.

—చూచినవ్యక్తి.

### రావూరు

ఈ టీచరు ఆట్లా, ఆ టీచరు యిట్లా, అనే దానికంటే ఈవూరి పెద్దలకు, కాదు - చిన్నలకు వేరేపనిలేదా ఏమిటి? —నేను.

### బాలిరెడ్డిపాళెం

పంచాయితీకోర్టుకు సంబంధించిన ఆ బోలెడు కంప్లైంటు ఏమిటో, ఆ వ్రాసినవారు వివరంగా బైటబెడితే, తప్పులుంటే సరుదుకుంటాం. ఆబద్ధమైతే జవాబుచెప్తాం. అంతేగాని సమిష్టిగా వ్రాస్తే ఎవరికిమాత్రం ఏమిలాభం?

—ప్రెసిడెంటు.

### కావలి రైతుసంఘం

తాలూకా నూతన కార్యవర్గ సమావేశం తే 29-7-42 పగలు 1 గం॥కు కావలిలో రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ఇంటిమీద జరుగును. యుద్ధ ప్రచారం, ధరలకంట్రోలు, బంజరు భూములు సాగుకిచ్చుట వగైరాలు చర్చించబడును.

—పి. వరదారెడ్డి, సెక్రటరి.

---

## హిందూసభ ప్రకటన

నిజమునకు 'కేసరి' హిందుసభవారి పత్రికగాదు. దానిలో ప్రకటింపబడే ఇతర విషయాలతో మాకు సంబంధంలేదు. మా అధికారవార్తలను మాత్రం ప్రకటించినందుకు మేము సాంవత్సరిక విరాళం యిచ్చేట్టు ఏర్పాటు. అంతే—

కేసరిలో కొంతకాలంగా స్థానిక పబ్లిక్ వ్యవహారములపై చర్చలు, విమర్శలు, కావింపబడుచున్నవి. వాటితో మాకు సంబంధమున్నట్టు వదంతులు, ఆపోహలుఉన్నవి. అది శుద్ధఅబద్ధం. వాటితో మాకు ఏలాటి సంబంధంలేదు. నిజమునకు కేసరి హిందూసభవారి పత్రిక కాదు. మా అధికారవార్తలను ప్రచురించు పత్రికమాత్రమే; అట్లా వాటిని ప్రచురించినందుకు 'కేసరి'కి మేము సాంవత్సరిక విరాళమిచ్చునట్లు ఏర్పాటు.

కావున హిందూసభేతర విషయ సంబంధములు ఏ విధముగను మాకు అంటగట్టవలదు.

కా. రామనాథము,
కార్యదర్శి.

---

కమ్యూనిస్టుపార్టీపై నిషేధాన్ని తొలగించారు.

---

## నెల్లూరుజిల్లా రాచకీయమహాసభ.

(8-వ పేజీ తరువాయి)

ముఖ్యముగా స్వతంత్రముకొరకు మన జాతీయ జండాక్రింద సేవచేయ వలయుననియు, శ్రీ గాంధిమహాత్ముడు నేడో రేపో తన క్రొత్తవుద్యమమును ప్రవేశపెట్ట నున్నాడనియు, ఆ వుద్యమములో యావన్మంది భారతీయులు, స్త్రీ పురుషులు అన్న భేదములుమరచి ఎట్టి త్యాగమునకైన చేసి ఈ అంతిమ పోరాటమును జయప్రదముగ జరిపింప వలయుననియు నుడివిరి.

అచ్చటనుండి ఉత్సవము సభాస్థలమునకు సాగినది. నాటకశాలలో ఒక వేదికనుజన్మించి చక్కగనలంకరించిరి. ప్రేక్షకులకు, ప్రతినిధులకు, ఆహ్వానసంఘ సభ్యులకు, ప్రత్యేక ఆహ్వానితులకు వేర్వేరు వసతులనేర్పరచిరి. జనము క్రిక్కిరిసియుండి. సభ దైవప్రార్థనతో మొదలుపెట్టబడినది 11 ఘంటలకు, ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ కనుపర్తి నారాయణరావు తన వుపన్యాసమును చదివిరి. తర్వాత శ్రీ సర్దారుగారు సభాప్రారంభోత్సవము గావించిరి. తర్వాత అధ్యక్షులు ప్రకాశంపంతులు తన వుపన్యాసమును సాగించిరి. వారి వుపన్యాసానంతరం సభ సా॥ 4 గం॥ల వరకు వాయిదా వేయబడినది. జిల్లా అన్నిప్రక్కలనుండి ప్రతినిధులు వచ్చిరి.

ఈసభను జయప్రదముగా జరిపించుటలో వెంకటగిరి వైశ్యయువజన సంఘమువారున్ను, స్వచ్ఛంద సేవాదళమున్ను చేసినసేవ మిక్కిలియు ప్రశంసనీయము. —పా. సుబ్బరామయ్య.

(తక్కిన ఉపన్యాసాలు, తీర్మానాలు వచ్చేమాటు. —

---

## నెల్లూరు బజారు ధరలు

| | | | |
|---|---|---|---|
| మొలగొలుకులు పాతవి | | రు | 87-0-0 |
| " " కొత్తవి | | | 93-0-0 |
| " " కేసర్లు | | | 74-0-0 |
| " " ఈశ్వర్లు | | | 70-0-0 |
| " " నాగసన్నాలు | | | 75-0-0 |
| " " నాగసంబావులు | | | 70-0-0 |
| " " రాగులు | | | 102-0-0 |
| " " జొన్నలు | | | 120-0-0 |
| పెసలు | తూ॥ 1-కి | రు | 9-0-0 |
| మినుములు | " | రు | 11-0-0 |
| ఆముదం | దబ్బ 1-కి | | 9-0-0 |
| నువ్వుల, శనగ, మానెల | " | | 12-0-0 |
| కిరసనాయిల్ | గాలం 1-కి | | 1-5-0 |
| బంగారం | సవరు 1 కి | రు | 39-0-0 |
| నవరబంగారం సవరెత్తు | | రు | 33-8-0 |
| వెండి | తులం 1 కి | రు | 0-14-0 |

---


భోగశక్తికి వజ్రాయుధమువంటిది

నూ ధరను 9-8-42 తేది వరకు పంపి గుణము కానిచో నిరూపించువారికి రూ 10-0-0 బహుమానమివ్వబడును.

ఆనేక రోగ్యకరశక్తులు వహించిన

"ఇంద్రియ స్తంభక్"

20 దినములకు సరిపోవునది సీసా 1-కి రు3-0-0 తపాలాచార్జి 0-8-0. వీటికి పత్యములేదు. పురుషుని వల్లార్చి, యింద్రియము, నరములకు పటుత్వముగలిగి కావలసినంత భోగశక్తిని, పురుషత్వమును, శాశ్వత సంపూర్ణసుఖముగిచ్చును. ముందుగా రు 3-8-0 పంపువారికి పంపబడును.

శ్రీ వీరబ్రహ్మ వైద్యశాల,
మత్తేపమిట్ట, కొడవలూరు,
నెల్లూరుజిల్లా.


---

## ప్రకటన

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబుకోర్టులో పెండింగులో వున్న దావాలు అనగా O. S. 664/40; O. S 666/40; O. S. 668/40, నెంబర్లులో నున్నూ, ఆడిషనల్ మునసబు కోర్టులో O S 78/41 నెంబరులోనున్నూ, మాంబట్టు గ్రామంలోని సముదాయం భూములశిస్తు విషయమై తేబడిన దావాలను చెరువుఆధారం మాగాణి భూములకు యకరా ఒకటింటికి ఫస్లీ ఒకటింటికి రు 7-8-0 ల చొప్పున్ను యితర భూములకు రు 2-12-0 ల చొప్పున్ను, శిస్తు యేర్పాటు చేసుకొనుచూ అట్లు యేర్పడే మొత్తమునున్ను దావా ఖర్చులలో మూడోవంతు తీసుకొనుటకున్ను ఒప్పుకొనుచూ యీదావాలలో పార్టీలుగావున్న అగ్రహారందార్లు అందరితరఫున 1, 4, 5 వాదులు కె శేషాద్రి ముదుస్వామిశెట్టి, మన్నె చెంచుశెట్టి, గుంటూరు వెంకటసుబ్బారసయ్య అనువారలు, వాదిం ప్రతివాదులతో రాజీపడినారు. O. S. 668/40 నెంబరుగల దావాలో రాజీనామా దాఖలు చేయబడినది. యితర దావాలలోనున్నూ, అట్లనే దాఖలు చేయబడును.

సదరు రాజీనామా అగ్రహారందార్లు అందరితర్పున 1, 4, 5 వాదులు Representatives గా దాఖలుచేయువిషయములో గాని రాజీనామా ఆంశముననుసరించిగాని ఆక్షేపణలు వున్నయెడల వాదులతో పాటు భాగములు కలిగియున్న యితరులు వారి ఆక్షేపణలను నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టుమునసబుకోర్టువారి యెదుట 27-7-1942 తేదిన పగలు 11 గంటలకు తెలుపుకొనవచ్చును. అట్లు తెలుపకున్న ఆక్షేపణలను తెలియపరచని యెడల రాజీనామాల ప్రకారం డిక్రీలు చేయబడును.

నెల్లూరు 24-7-42 } మామిడిపూడి రామకృష్ణయ్య, వాదుల ప్లీడరు.

---


"అపోహా" ఉన్నదంటే

సంఘాన్ని, కుటుంబాన్ని పవిత్రజీవితాన్ని సమూలంగా నాశనంచేస్తుంది.

## అపోహ

| | | |
|---|---|---|
| విశ్వాసరావు | : | యం. విశ్వనాథ్. |
| మనోహరరావు | : | బి. విశ్వనాథం. |
| శేషు | : | టి. వి. రమణారెడ్డి. |
| నారాయణరావు | : | చంద్రశేఖర్. |
| కృష్ణరావు | : | టి. వి. రమణారెడ్డి. |
| మహాలక్ష్మమ్మ | : | ప్రకాశరావు. |

కథ : కాంతాజి, సంగీతం : జయరామా, దర్శకత్వం : ఓదందు

ఎప్పుడు?

25-7-42 రాత్రి 9-45 గం॥కు టవున్ హాల్లో



శ్రీ రామకృష్ణమిల్సు

స్వదేశీ స్టోర్సు

ట్రంకు రోడ్డు నెల్లూరు.

పదహారుకళలనునరించి బనారసు - బెంగుళూరు పట్టుచీరలు, సరిగెనస్త్రాలు, పంచలు వాయిలు కోర్తరీకం చీరెలు, పెల్లు-జాకెట్లు - షర్టింగులు, కోటింగులు, కోరినవన్నీ ఒకే చలకు యిచ్చేదను. నమ్మకానికి మేము చిరపరిచితులము.

—రాయవరపు జగన్నాథం.

నెల్లూరుజిల్లాలో

## సర్. కె. వి. రెడ్డి ప్రోగ్రాం

అన్నామలై యూనివర్సిటీ వైస్‌ఛాన్సలరు సర్. కె. వి. రెడ్డిగారు యీక్రింద కనుపరచిన ప్రకారం నెల్లూరుజిల్లాలో పర్యటనంచేసి ఉపన్యాసాలిస్తారు.

(1) 28-7-42 తేది సా॥ 5½ గం॥కు నెల్లూరు పురమందిరాన కలెక్టరు శ్రీ దొరగారి అధ్యక్షతన "హిందూదేశము - యుద్ధము" అనుదాన్నిగూర్చి

(2) 29-7-42 తేది సా॥ 5½ గం॥కు కావలిలో బెజవాడ రామచంద్రారెడ్డి గారి అధ్యక్షతన "రాజకీయ పరిస్థితి"ని (తెలుగులో) గూర్చిన్ని.

(3) 30-7-42 సా॥ 5½ గం॥కు గూడూరులో వెంకటగిరి రాజాగారి అధ్యక్షతన "యిది అందరి యుద్ధం" అనేదానిమీద.

బి. డబ్ల్యు. డే,
జిల్లాకలెక్టరు.

## కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి

ఈ బ్యాంకి పరిపాలన ఇంకను కొన్ని విషయములలో పూర్వపు పద్ధతులనే అనుసరించి యున్నది. బోర్డు డైరెక్టరులందరు కొంత షేరు ధనముగాని, డిపాజిటుగాని యుంచవలసిన ఆవశ్యకతనుగూర్చి రిజిస్ట్రారువారు తెలిపియున్నను, అందుకుబదులు డైరెక్టర్లకే కావలసినఅప్పు తీసుకొనుటయు, వాయిదాలు చెల్లించకపోవుటయు, డిఫాల్టు పడినప్పుడు 3 మాసములు మించకుండ యీమొకొనిగాని, తాజా వాయిదా (Extension) పొందిగాని, తమ డైరెక్టరు పదవిని నిలుపుకొనుట జరుగుచున్నది. ఇంతేగాక పింపిల్‌లోను పూర్తిగా చెల్లించుటకు మూడు సంవత్సరములు యేకారణము చేతనైనను మించకూడదని స్పష్టముగా నిబంధనయున్నను, మూడు సంవత్సరములుమించి తాజా వాయిదా ఇమ్మటయు, అట్టి డిఫాల్టు అయిన డైరెక్టరును ఇంకను రూలుకు విరుద్ధముగా పదవిలో యుంచుటయు జరుగుచున్నది. ఇదిగాక అట్టి డైరెక్టరుకు నిల్వబాకీయున్నను మరల అప్పు శాంక్షను చేయుచున్నారు-ఇది క్రొత్తబోర్డు వారికి ధర్మముకాదు. వారి పరిపాలనకు కళంకము తెమ్ముచున్నది. దీనిని బోర్డువారును, క్రొత్తగా వచ్చిన కో-ఆపరేటివ్ డిప్టీ రిజిస్ట్రారువారును గమనించి తగుచర్య తీసికొందురని నమ్ముచున్నారము. —ఒక పౌరుడు.

## కలరా

యీనెల 11 తేదివరకు హెల్తువారి రిపోర్టు ప్రకారం ... తా॥ వెంగింపల్లెలో 12 మందికి కలరాతగిలి 5 మందిమరణించారు. కనిగిరి తా॥ నందిపరంలో 4 గురికి తగిలి ఒక్కరు మరణించారు. పామూరులో 2 కి తగిలింది. చావులేదు. ఇంకా కోవూరు తాలూకాలో పల్లిపల్లెలో వుందట. యుద్ధభయానికితోడు దేశంలో కలరాబాధగూడ హెచ్చింది. కర్నూలుజిల్లాలో 7 తాలూకాల్లో ఉల్లుకున్నది. బళ్లారిపక్కేరా మండలాలకు వ్యాపించింది.

ఇప్పుడు నెల్లూరు రాజ్యానికితగింది. ఈజిల్లాలో అప్పుడే 3 తాలూకాలలో కనబడుతున్నది హెల్తువారి లెక్క ప్రకారం. విరువూరులో గూడా వుంటే హెల్తువారికి తెలిసితే యింతవరకు శ్రద్ధ తీసికోలేదని గ్రామస్థులు వ్రాస్తున్నారు.

కాబట్టి యీ కరువుకాలంలో కలరాగూడా వెంటబడి ప్రజల నాశనంకాకుండా హెల్తువారు అతిశ్రద్ధగా దీన్ని ఆపచేయాలి.

## దర్శితాలూకాలో ప్రజలు మలమల మాడుతున్నారు.

—*—

దర్శితాలూకాలో పెక్కుగ్రామాలల్లో ప్రజలు తిన తిండిలేక, కొనుక్కొనను గింజలులేక నానా బాధలుపడుతున్నారు. యిప్పటికప్పుడే పైర్లు వేయవలసిన తరుణము మించిపోయింది. పొత్తిగా వర్షంలేదు. పశువులుకూడా త్రాగనీరు, మేతలేక అలమటించుచున్నవి. వ్యాపారము చేయు భాగ్యవంతులగు రైతులు, వర్తకులు మితిమీరిన లాభాలకొరకై గ్రామాదులనుండి గింజలు తరలించుచున్నారు, యిప్పటికే ఎన్నో గ్రామాదుల్లో ఎగుమతగు సరకులబండ్లనడ్డగించారు. కాని ప్రభుత్వసహాయం లేనందువల్ల బలవంతులు యీ పేదల నెట్టివేసి తమ స్వలాభాలు చూచుకుంటున్నారు. రైతు, కూలీ లీకష్టాలను భరించలేకున్నారు. పరిస్థితులు విషమించాయి. గ్రామాలన్నీ యీయుద్ధదినాల్లో స్వయంపోషకము కావాలని రైతుసంఘాలు కోరుతుంటే, తిండి పదార్థాల లోటు పడుతుందని వకవంక ప్రభుత్వం జాస్తిగా పంటలు పండించమని రైతులను కోరుతూవుంటే యీవరకే కొందరు స్వార్థపరులు యిలా గింజలను ఆశజూపి కొంటూ యితరప్రదేశాలకు ఎగుమతులు చేస్తూవుంటే, ప్రభుత్వం వుదాసీనం వహించడం శోచనీయం. ప్రభుత్వం వెంటనే జోక్యం పుచ్చుకొని గ్రామాధికార్లకు వుత్తర్వులిచ్చి గింజలను గ్రామాదులనుండి యితర ప్రదేశాలకెగుమతి కాకుండా తగు కట్టుదిట్టాలు చేయాలి. లేకపోయిన ప్రతిగ్రామం యీ తీవ్రపరిస్థితుల్లో దెబ్బ తింటుంది. బాహాబాహి లూటీలు, దోపిళ్లు జరుగవచ్చు. యిప్పటికే యీ తాలూకాలో యెన్నో గ్రామాదుల్లో ప్రయత్నాలు జరిగాయి. మరి కోటఫిర్కా ప్రాంతంచూస్తే గుండెలు నీరైపోతున్నాయి. కొన్ని గ్రామాల్లో అసలు తిండిలేక, చేసుకోను పనులులేక బాధలుపడుతూ చెరువుతోట్లలోవుండు తుంగగడ్డలు త్రవ్వుకొచ్చుకొని దబ్బుకొని తింటున్నారు. యిలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వంగాని, జిల్లాబోర్డుగాని ఏదైన కరువుపనులు ప్రారంభించుట అవసరము. దినకూలీతో

## రొంపేరు పోరంబోకు భూములు సాగుకివ్వాలి

బాపట్లనుండి చినగంజాం వరకు రొంపేరు పోరంబోకు షుమారు 10 వేల యకరాలుంటుంది. రొంపేరుకు 6 ఫర్లాంగుల దూరంలో సాగుకివ్వరాదని చాలాకాలంక్రిందట ప్రభుత్వం నిర్ణయించింది. పైనున్న మాగాణిభూములనుండి ఈ పోరంబోకుగూడా మురుగునీరు ఎల్లప్పుడు రొంపేరులోకి పోతుంది. ఆ మురుగునీటితో చాలాభాగం పోరంబోకులో సాగుచేయవచ్చును. రొంపేరుకు 6 ఫర్లాంగుల వరకు సాగుకివ్వరాదనే నిషేధపు ఉత్తరువు ప్రభుత్వం రద్దుచేస్తేనేగాని ఆహారపంట లధికంగా పండించుటకు బంజరు భూములన్నీ సాగుచేసుకోవచ్చునని ఇటీవల ప్రభుత్వం చేసిన నిర్ణయం ఈ రొంపేరుకు వర్తించదు. ఈ రొంపేరు పోరంబోకుగాక ఈజిల్లాలో వెంటనే పంటలు పండించుటకు వీలయ్యే చెప్పుకోదగ్గ పోరంబోకు భూములులేవు. కనుక బంజరు భూములు సాగుచేయుటద్వారా పంటలధికంగా పండించాలనే ప్రభుత్వవిధానం గుంటూరుజిల్లాలో అమలుకు రావాలంటే ఈ రొంపేరు పోరంబోకు భూములకు 6 ఫర్లాంగుల నిషేధపు ఉత్తరువు వెంటనే రద్దుచేసి సాగుచేసుకోవచ్చునని ప్రకటించుట ప్రభుత్వంవారి కనీస ధర్మము.

—బొచిన సుబ్బారావు,
గుంటూరు జి. రై. కార్యదర్శి.

నైన ప్రజలు జీవిస్తుతారు. ప్రభుత్వం క్రింది యేర్పాట్లు వెంటనే చేయించాలి.

(1) యే గ్రామంలోనిధాన్యం ఆ గ్రామంలోనే వుండేట్లు కట్టుదిట్టం చేయాలి.

(2) ప్రభుత్వంతరపున గింజలడిపోలు పెట్టించి క్రమమైన ధరలకు అమ్మించాలి.

(3) కరువుపనులు పెంచిపెట్టాలి.

(4) జమీందారీలోని బీడు భూముల కిస్తు మాఫీతో సాగుకివ్వాలి. అవి సాగుచేసుకొనుటకు ప్రభుత్వం ఋణంయివ్వాలి.

మహానందచౌదరి,
ద. జి. రైతుసంఘాధ్యక్షులు.

నెల్లూరు పర్మెనెంటుఫండువారి తాలూకా

# భూముల యేలం

—*—

తే 4—8—42 ది మంగళవారం సాయంత్రం 5 గం॥లకు యీ దిగువ నుదహరించిన భూములను నెల్లూరు పర్మెనెంటుఫండుఆఫీసులో యేలం వేయబడును. ఇందునుగురించి వివరములు కోరువారు ఆఫీసుజరుగు కాలములో వచ్చి కనుగొనవచ్చును.

I. గూడూరు తాలూకా నాంచారమ్మపేటలోని ఫండువారి తాలూకు య 21-0 ట్లు మెట్టమాగాణిభూములు.

II నెల్లూరు తాలూకా గుండ్లపాళెంలోని య 2-26 ట్లు మాగాణిభూములు.

III. నెల్లూరుతాలూకా పైనాంపురం మజరా మిట్టపాళెంలోని య 189-7 ట్లులో భట్టారం వీరరాఘవయ్య తాలూకు ఫండువారి అనుభవముగు $1/_{12}$ వ భాగంను దాఖలైన మెట్టమాగాణి య 15-81 ట్లు భూములు.

నెల్లూరు పర్మెనెంటుఫండు (లిమిటెడ్)
20-7-42, నెల్లూరు.

బి. ఆదిశేషయ్య,
సెక్రటరి.

విద్యార్థులకు మంచి తరుణము!

# క్రిష్ణా & కో

బుక్ సెల్లర్సు & స్టేషనర్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

మా షాపులు ట్రంకురోడ్డులో కొత్తభవనం ప్రక్కకు మార్చాము. మావద్ద హైస్కూళ్ళు, కాలేజీ ఎలిమెంటరీస్కూళ్లు అన్నిరకాల పుస్తకాలు స్టేషనరీ సామానులు చౌకగా దొరుకును.



# డోంగ్రేగారి

బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు.)
పక్షవాతం, కుద్రవాతం, చప్పి, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కా॥ కాకర్లకామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 6-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

కుష్ఠు బొల్లి : వగైరా
కుష్ఠు, బొల్లి మేహమచ్చలు, తామర, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తా॥ గో॥జిల్లా.

జమీన్ రైతు పత్రిక
సంవత్సరం చందా రు 4-0-0
అర్ధ సంవత్సరానికి 2-4-0

# ప్యూనిటివ్ టాక్సు అన్యాయం.

## అందులోని మినహాయింపుల పంథా అక్రమం

1861 సం॥ 5-వ ఆక్టు 15-వ సెక్షన్‌ను అనుసరించి నెల్లూరు టౌనులో హిందూమహమ్మదీయ గలాటాల సందర్భములో అధిక పోలీసుదళమును నిర్మించి యీ సిబ్బందిఖర్చులు క్రమముగనో, అక్రమముగనో, నెల్లూరు వాస్తవ్యులు భరించవలసివచ్చినసంగతి అందరికి తెలిసినదే. ఈఆక్టులో చెప్పిన explanation ప్రకారము, వాస్తవ్యుడు (Inhabitant) అనగా నెల్లూరు టౌను సరిహద్దులలో కాపురముండినను లేకయున్నను ఆహద్దులలో భూమి లేక యితర స్థిరాస్తిని స్వంతదారుడుగాగాని (holder) స్వాధీనమందుంచుకొన్నవాడు (occupier) గాగాని కలిగినవాడున్నూ, ఆ రీతిగా రెంటు వసూలుచేసికొను ల్యాండుహోల్డరున్నూ, చేరుదురని యున్నది. అందువలన టౌనులో ఆస్తి లేనివానిని గలాటాలకు వాడెంత కారణభూతుడైనను, యీ పన్ను బాధించదు. టౌనులో స్థిరాస్తిగలవాడే, కాపురమున్నను లేకపోయినను భరించవలసియున్నది. వీరిలో గవర్నమెంటువారు తమ యిష్టమువచ్చిన వాస్తవ్యులను యీపన్ను భరింప నవసరము లేదని మినహాయింపు (Exempt) 5 వ సబ్ సెక్షన్ ప్రకారం చేయవచ్చును. ఈఅధికారమునుబట్టియే గవర్నమెంటువారు తరగతుల వాస్తవ్యులను exempt చేసియున్నారు. వీరిలో గవర్నమెంటు సర్వెంట్లు, గవర్నమెంటు ప్లీడరు, గవర్నమెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు, రైల్వే కంపెనీల ఖాయపునౌకర్లు, నెల్లూరు పవర్ & లైట్ కంపెనీల ప్రొప్రయిటర్లు వారి ఖాయపునౌకర్లు మొదలైనవారు చేరియున్నారు. యే కారణము చేత వీరినిమాత్రం exempt చేసి, వీరితోపాటు యుండు గవర్నమెంటు పెన్షనర్లను, డిస్ట్రిక్టు బోర్డు మునిసిపాలిటీ నౌకర్లను, యితర కోఆపరేటివ్ మొదలైన బ్యాంకినౌకర్లను exempt చేయలేదో తెలియకున్నది. రైల్వే, పవర్ & లైటు కంపెనీలలోకూడ ఖాయపునౌకర్లకు ఖాయముకానివారికి చూపిన వ్యత్యాసమునకును కారణములు కనుపించవు. యెవరినైనను exempt చేయుటకు సర్వాధికారము గవర్నమెంటువారికున్నను, exempt చేయుటలో అకారణముగ అనవసర భేదములకు యెడమివ్వక చేయవలసిన బాధ్యత అధికారియందున్నది.

గవర్నమెంటు పెన్షనర్లు తాము 30 సంవత్సరములకుపైగా గవర్నమెంటుకు వినయ విధేయతతో విశ్వాసపూర్వకముగా నౌకరి చేసినవారమనియు, తమకు ఇచ్చుచుండు పెన్షన్ కూడా యొకవిధమైన సర్కారుజీతము (Deferred pay) యనియు, తాము కడు వృద్ధులము, బలహీనులము, కొందరు కండ్లు, చెవులు మొదలైన అవయవ పటుత్వము తగ్గినవారమనియు, తమకు ఈ గలాటాలలో యేలాటి జోక్యముగాని లేదనియు, వుండుటకుకూడ అవకాశము లేదనియు ఈ మొదలైన కారణములబట్టి తాముకూడ గవర్నమెంటు సర్వెంట్లు మొదలైన వారితోపాటు exemption కు అర్హతగల వారమనియు తెలుపుచు గవర్నమెంటువారికి యొక మహజరు జిల్లా కలెక్టరువారిద్వారా పంపుకొని జిల్లా కలెక్టరుతో స్వయముగకూడా సందర్శించి చెప్పుకొనిరి. జిల్లా కలెక్టరువారు అభిప్రాయపడినట్లే గవర్నమెంటువారు అభిప్రాయపడి గవర్నమెంటు మెమో నెం 12811-A-1/25.5.1942 రు గల వుత్తర్వు ఈ క్రిందివిధముగ తెలిపిరి.

అది యేమన "గవర్నమెంటు పెన్షనర్లు తాము కావలయునని కోరి నెల్లూరుటౌనులో నివసించియున్నారు. వారు జనరల్ non-official పబ్లికులో యొక భాగముగనున్నారు. కనక వారిని exempt చేయుటకు కారణములు కనుపించవు" అని. ఈ వుత్తర్వు చట్ట విరుద్ధముగను, కేవలము అసమంజసముగ యున్నది. చట్ట విరుద్ధమెట్లనిన, పోలీసుఆక్టు 15-వ సెక్షన్ 3-వ సబ్ సెక్షన్ ప్రకారం యీపన్ను 5వ సబ్ సెక్షన్ క్రింద exempt చేయుబడిన వాస్తవ్యులుతప్ప, యితర యావన్మంది వాస్తవ్యులు Inhabitants భరించవలసియున్నది. వాస్తవ్యుడనగా యెవరైనది పైన తెలిపియున్నాను. టౌనులో నివసించినారా లేదా యనుదానినిబట్టికాదు. వాస్తవ్యుడనువానిని నిర్ధారణచేయుట. అట్టివారో టౌనులో నివసించినారు అను కారణము చట్ట విరుద్ధము. అసమంజసమెట్లనిన: యీ గవర్నమెంటు వుత్తర్వులో తెలిపినప్రకారం పెన్షనర్లు టౌనులో నివసించక అనగా తాముగాని, తమ పూర్వీకులుగాని టౌనులో సేకరించిన స్థిరాస్తి యుంతయు అమ్మకొని, తమ కుటుంబములతోసహా నెల్లూరు టౌను వదలియుండిన అప్పుడు exemption కు కారణములుగాదును అని తెలుపుట పెన్షనర్లు తాము యేరి కోరి టౌనులో నివసించియున్నారనటలో వారు యితరచోట్ల నివసించుటకు వీలున్నను అట్లు చేయకున్నారని వూహించినట్లు స్పష్టముగనున్నది. యితరచో ఆస్తి కలిగియుండి వారి వృద్ధాప్యదశలో ... ముగా కాలము గడుపుటకు వసతులుండిన వరకు తాము ... టౌనులోనే ... డనవచ్చును. ఇట్టియునుగాక వారికి ... యీవిషయమై నెల్లూరుటౌనులో నివసించియుండిన యీపన్ను భరింపవలసినబాధ్యత కలుగునని హెచ్చరిక చేసినను వారు టౌను వదలక యుండినవారు కారైరి. యేవిధముగ జూచినను టౌనులో నివసించియున్నారను కారణము చెల్లదు.

యేది యెట్లున్నను గవర్నమెంటు పెన్షనర్లు, లోకల్ బోర్డు, మునిసిపాలిటీల నౌకర్లు, యితర బ్యాంకినౌకర్లు వీరందరుకూడా exempt చేసిన ఏడు తరగతుల మాత్రపు అర్హత గలవారు కాదనుటకు యేమాత్రము కారణములు లేవు. అకారణ భేదములు, పక్షపాతములు, కల్పించియున్నట్లు భావింపవలసియుండును. కొందరిని exempt చేసి యితరులను exempt చేయునందున భరించవలసినపన్ను దామాషా చాలా జాస్తి యగుచున్నది. కాలము చాలా కష్టముగను దుర్భరముగను కనుబడుచున్నది. వీటినన్నిటిని గమనించి గవర్నమెంటువారు పునరాలోచనచేసి యీ ఆఖరు పన్ను నుండి పైనతెలిపినట్టి వాస్తవ్యుల యావన్మందిని లేనిచో కడకు గవర్నమెంటు పెన్షనర్లు, లోకల్ బోర్డు, మునిసిపాలిటీ, బాంకీల నౌకర్లనైనను exempt చేయవలసినదిగా కోరదగినైనది.

—ఒక పౌరుడు.


నమ్మకమైన

నగల దుకాణం

నమ్మక ..., ... ముమ్మట, కొత్త రకాలు.

... ప్రసిద్ధికెక్కి...

★ ... గడి ఏది?

గుండాల వెంకట

సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

(బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు)






సకల సందులకు మందు సాటిలేనిది

అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

41 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.



డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి.

వారి ఔషధములును, గ్రంథములును, అనుభూత ఔషధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారిస్టాకిస్టుల అందరివద్దనుకూడ లభింపగలవు.



కొనేటప్పుడు

ట్రేడు  మార్కు

గమనించుడు

జామాఆయిల్


వివిధరకముల

నొప్పులకును, బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

అమర్‌చెంద్, శోభాచెంద్ P. T. మదరాసు.





మునిపుంగవుని మహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

"గోల్డన్‌పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఆరోగ్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన పటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్విట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు గూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నూటికి నూరు రెట్లధికమగును. వెంటనే "గోల్డన్‌పిల్సు" సేవింపమొదలిడుడు. మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావము లేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషులపైను నిర్బంధించుటకు యింతకంటె తేరువ్వి లేవు.

30 దినాలు సీసా 5—0—0

15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.



కేరళవిలాస్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

బారకాసులో వుండిన కేరళవిలాస్ మిలిటరీ హోటలు ట్రంకురోడ్డులోని సౌందర్య మహలులోకి మారింది. నెల్లూరులో బ్రాహ్మణేతరులకు అన్ని సౌకర్యాలు గూర్చే హోటలిదొక్కటే. ఇందు కాఫీ, ఫలహారాలు, భోజనం, వేడినీళ్లస్నానం, విడిదికు గదులు అన్నివసతులు ఉన్నవి. తాము నెల్లూరువస్తే మాహోటలుకు తప్పక వచ్చి మమ్మ ప్రోత్సహించండి.

విధేయుడు,

వి. నారాయణ నాయర్, ప్రొప్రయిటరు.

# పల్లెలు ★ ★ ★ ★

## ఇస్కపల్లి చింతామణి: పాపం!!

19 తేది నాటక ప్రదర్శనం. కామాక్షీదేవి చింతామణి, నాగరాజకుమారి రాధ వేశారు. సరే నాటకం అయిపోయింది. కామాక్షీదేవి టాక్సీలో నెల్లూరువెళ్ళింది, దానిలో జాగా లేదన్నందున నగరాజకుమారి నెమ్మదిగా కావలి వెళ్ళింది—

ఇది 19 వ రాత్రి కథ. 20 తేది తెల్లారేటప్పటికి కావలినుండి నగరాజకుమార్ని పట్టుకొన్నారు. "కామాక్షీదేవినగ ఇస్కపల్లి గ్రీన్ రూములో పోయింది. జ్యోతిశాస్త్ర ప్రకారం నీవు తీసినట్లు మాకు కలొచ్చింది; ఏంచెప్తావ్" అన్నారు. "దెయ్యాన్ని గొడుదును, దేవుణ్ణి గొడుదును, నే ఎరగ"నని మొత్తుకొన్నది. చూడు! ఏంచేస్తావో? పోలీస్- అని బెదిరించారు. పాపం! పరాయిజిల్లా పిల్ల. నా అనేవారెవరూ ఇక్కడలేరు. భయపడిపోయి దానిని ఏడుస్తూ తన మెళ్ళోనగను ఆరుమూడుగా తెగనమ్మి రు100లు కంటకోక్కం ఆ జన్నవాడ కామాక్షీదేవిపాక్షిగా కోసిట్లో తోసింది.

తల గిర్రున తిరిగింది. కంట రక్తబిందువులొలికాయి, కాని ఎవరికి కనికరం.? పాపం! ఏ సంవత్సరాన్నుంచో గడ్డితిని నాటకాల్లో సంపాయించిన కాసులు, వీసాలు, ఒక్కసాడు-ఒక్కరైటిలో సముద్రగర్భంలో ఒలికిపొయ్యాయి; పావన మూర్తి అగ్నిదేముని గర్భంలో ఆహుతి అయ్యాయి. "దేముడు లేడా,
సత్యం జయించదా"

—నిష్పాక్షికుడు.

## కందుకూరులో:

గద్వాలాస్థాన కవీశ్వరులు పోకూరు కాశీపత్యవధానులవారి అష్టావధానం 16 తేది జరిగింది. రు 116 లు బహూకరించారు. "కాకుమాని రాయ నీకె తగురా" అన్నట్లు కాకుమాని సెట్టిగారొక బంగారుపతకాన్ని "ఈశ్వరమ్మ యనగ యామె తగును" అన్నట్లు పాలెపు యీశ్వరమ్మగారొక బంగారు పతకాన్ని కవిగారికి సమర్పించి చరితార్థులైనారు. —ప్రేక్షకుడు

## కొఘవరం:

మా పిల్లలకు చదువు, మాకు కుసుమవారిబాధ్యత్వము బోధన గావించిన పాఠశాల మేనేజరు మంచిరాజు వెంకటేశ్వర్లుగారు 16 తేది "మమ్మల విడనాడినయ్య వార జాడీకా"

వారిఆత్మకు శాంతి, వారి కుటుంబానికి మా సానుభూతీను— —అందరు.

## కావలి జయంతి:

శ్రీనాథ మహాకవి జయంతి 26 తేది సాయంత్రం జరుగుతుంది. ఆధునిక కవితాగ్రేసర విశ్వనాథ సత్యనారాయణ మహాకవి, యం. ఏ. గారు ఉపన్యసిస్తారు.

సారస్వత పరిశోధనాగ్రేసర దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు.

కారొనేషన్ రీడింగురూమువారు అధ్వర్యం వహిస్తారు.

"శ్రీనాథ సత్కృతి శ్రేయంబులకు ఆత్మనిష్ఠ నాడలు ధాత్రికిచ్చినా"రను, తెక్కిన అన్ని తెలుగువారు రసగ్రహణపారీణులంతా విచ్చేయవలెనని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

## గూడూరుమర్దనం:

మొలగినూరు పల్లపరెడ్డి రాఘవరెడ్డిని, గాలి నారాయణరెడ్డి 2 తేది కొట్టివాడకేది విషయం.

లోకుల బాకీలు తీర్చేనిమిత్తం గాలి నారాయణరెడ్డి కొంతభూమిని రాఘవరెడ్డికి విక్రయించాడనీ, బాకీలుతీర్చడంలో బాకీదార్లతో సెటిలుచేసిన డబ్బు కొంత తనకు రావాలనీ, అందుకుగాను రు 50 లకు పంచాయితీకోర్టులో రాఘవరెడ్డిమీద దావాతెచ్చినాడని నారాయణరెడ్డివాదం. ఈ దావా తర్వాత పదరు డబ్బుతాలూకు ఇంకా రు 200 లు నాకేగావాలని రాఘవరెడ్డి మున్సబ్ కోర్టులో దావాతేశాడు. ఇది రాఘవరెడ్డి వాదం.

తదనంతరం 2.7.42 తేది పెళ్లేటి యింటి ప్రాంతపు సందున పోతుంటే నారాయణరెడ్డి తమ్ముకొట్టి తైపంచ పెరక్కపోయినాడని, రైటర్ సర్తానికి పడమర 3 మైళ్ల పశ్చిమంలో వుండే గూడూరు పోలీసుస్టేషన్‌లో పల్లపరెడ్డి రిపోర్టు.

గాలినారాయణరెడ్డి అరెస్టు, జామీనుమీద విడుదల, పోలీసు చార్జిషీటు దాఖలు జరిగింది. నేను విచారించానుగాని వ్యవహారమధ్యలో నేనేమి పలకడానికి వీలులేదండి. —యదార్థవాది.

## ఉదయగిరి స్కూలు:

పరీక్షల్లో 70 మంది చేర్చుకోబడ్డారు. అన్ని విధాలా అభివృద్ధికి వచ్చిన ప్రధానోపాధ్యాయుణ్ణి మార్చడం పౌరులకు అసంతృప్తిగానేవుంది.

—వి. నాగయ్య.

## బారువ పరామర్శ:

బరాక్త్ర, ఆంధ్రసంగీత విద్వాంసులగు పంగారు ధర్మారావుగారు 18 తేది దివంగతులైనారు. సా॥ సానుభూతి సభలో వారిఆత్మకు శాంతి ప్రసాదించమనీ, కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. —గొరకల సూర్యనారాయణ.

## కడప నిషేధాజ్ఞ:

తిరకయ్యమీద నిషేధం తొలగించాలని బాలిరెడ్డి ప్రభృతుల రాయబారం తే 20 వ నెల్లూరు కలెక్టరువద్దకు. రిపోర్టు తెప్పించుకొని తగిన చర్య తీసుకుంటానన్నారు. —పి. వి.

— —

## నజీరియాబస్‌వారి అక్రమం.

నెల్లూరునుండి రామతీర్థంపొయ్యే M. D. L. నెం. 79 బస్సులో మొన్న 13 తేది రామతీర్థంనుండి నెల్లూరుకు కొంతమంది ప్రయాణీకులవద్ద 8 అణాల చొప్పునను, కొందరివద్ద 12 అణాలు చొప్పున్నూ వసూలుచేశారు. ఏమయ్యా! అని అడుగబోతే తన్నబోయి, దింపేసి, మళ్లీ యెక్కించుకొని నానాగాభరా పట్టించారు. యిది నిజంగా అక్రమం. ఇలాంటి పోకిరితనాలు లేకుండా చేయాల్సిన విధి బస్సు సొంతదారులది. కండక్టరంటే బస్సులో హిట్లర్. ఆయన కనుసన్నల మీద ప్రయాణీకులు మెలగాలంటే ఇవి ప్రజలు కండ్లు తెరిచే దినాల్లు. ఊరుకోరు. కాబట్టి పోలీసులవాళ్ళు యిలాంటి అక్రమాలు జరక్కుండా చూడాలి. —తిన్నెరు కన్నయ్య.

—

సారధివారి

పత్ని

నెల్లూరు
వినాయకహాల్లో

రెండోవారం

అహిని, అగ్నిని, సెనకి తప్పంగవచ్చు
ధర పతివ్రతలకు ఎగ్గుదలచిరేని
సర్వనాశనముగుట నిశ్చయము సుమ్ము!
కణ్ణకికి చెరుపుజేసిన ఖర్మమునకు
పాండ్యరాజు వినాశన పథముగనమె!

గణిక ప్రేమామృతము త్రాగగలరుగాని
దానితల్లివిషాగ్నిని తప్పువెట్లు?
మాధవీ 'కోవలను'ల దుర్భరపు చరిత,
"పత్ని" ఫిలిమునజూడ ప్రయత్నపడరె.

నటవర్గం:

| | | |
|---|---|---|
| కణ్ణకి | - | యుక్త్యేంద్రణి |
| మాధవి | - | హైమవతి |
| చిత్ర | - | మరక్షి కమలాబాయి |
| దేవంతి | - | కామాక్షీదేవి (నెల్లూరు) |
| అమ్మైయ్ | - | శేషీకమల (నెల్లూరు) |
| కోవలన్ | - | కోనేలమూడి సూర్యప్రకాశరావు |
| స్వర్ణకారుడు | - | వంగర వెంకటసుబ్బయ్య |
| శివుడు | - | భోళానాథ్‌శర్మ |

డైరెక్టర్:
జి. రామబ్రంహ్మంగారు


రష్ జాస్తిగావుంది.
మీరింకా చూడలేదా!
త్వరపడండి.

ఇది 31 మంది ప్రఖ్యాతిగన్న స్త్రీలు పాల్గొన్న ఫిలింరాజము.

తర్వాతఫిలిం:— ఆర్యమాల.

## నెల్లూరు జిల్లా

# రాజకీయ మహాసభ



తే 19-7-42 దిన వెంకటగిరిలో రమావిలాస నాటకశాలలో సభ జయప్రదంగా జరిగినది. ఉ॥ 9 గం॥కు సభాఅధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు, దండు నారాయణరాజుగారు, కడప జిల్లాబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి వి. రామసుబ్బమ్మగార్లును శ్రీ కటకశేని కళ్యాణరావుగారి యింటివద్దనుండి పురవీధులలో కారులో వుత్సవముతో తీసుకొనిపోయిరి. కారును త్రివర్ణ పతాకములతోను, పుష్పములతోను అలంకరించిరి. బ్యాండు, మేళము, జాతీయధ్వజము, బాలికల పాటలతోటి జాతీయనినాదములు మైక్కై ధ్వనులు మిన్నుముట్టుచుండ, స్వచ్ఛంద సేవకులు యిరు! ఇరువైపుల నడువ అతివైభవముతో వుత్సవము సాగినది. వేలకొలది జనులు వుత్సవములో పాల్గొనిరి. బజారువీధిలో జండావందనం ఏర్పాటుచేయబడిన స్థలములో దైవప్రార్థనానంతరము శ్రీమతి రామసుబ్బమ్మగారు జాతీయపతాకమును ఎగురవేసిరి. గూడూరునుంచి వచ్చిన బాలికలు జాతీయగీతాలు, జండాపాటలను వీనుల విందుగ పాడిరి. తర్వాత శ్రీ రామసుబ్బమ్మగారు ఉపన్యసించుచు, తనకు యీ అవకాశమిచ్చినందులకు కృతజ్ఞత తెల్పుచు జాతీయజండాను శాశ్వతముగా నెలకొల్పుటకు మనమందరము యేకమై ఆ జండాక్రింద ఎట్టిత్యాగమునైన చేసి పనిచేయవలయుననియు, యీ జాతీయ జండాను నిల్పుకొనుటకై మన దేశభక్తులెందరో చెరసాలకేగిరనియు, లాఠీదెబ్బలకు గురియై, ప్రాణములు పోగొట్టుకొనికూడ వున్నారనియు, నాగపూరులో మన జాతీయజండాను ప్రతిష్ఠించుకొనుటకై సత్యాగ్రహము చేసి అన్నివిధముల త్యాగమును మనము చేసియున్నామనియు, ప్రస్తుతము జరుగుచున్న ప్రపంచ యుద్ధములో ప్రతిదేశమువారును తమ జండాను స్థిరస్థాయిగా నిల్పుకొనుటకై తమ ప్రాణాల సహితి మర్పించి యుద్ధము చేయుచున్నారనియు, జండాను క్రిందికి రాకుండా, మరొకదేశము జండాను ప్రతిష్ఠ కాకుండ పోరాడుటయున, దేశ స్వాతంత్ర్యము కల్గియుండుటయే యనియు, ఇప్పుడు పర దేశముల లో ప్రజలు ఆబాల గోపాలము స్త్రీలు పురుషులు యావన్మంది తమ దేశ స్వాతంత్ర్యమునకు నడుముకట్టి పనిచేయుచున్నారనియు, వారిక్కవి మనకు సహాయము కావలయుననియు, వానిని చూచి మనము మన పక్షభేదములు సడలి యేక

(కొరవ 6-వ పేజీలో)

Printer, Publisher, & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandovari St, Nellore (S. I.)